


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక
PEN POWER TELUGU DAILY
ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 190 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ సోమవారం 17 మార్చి 2025 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :190 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA MON 17 MARCH 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada, Visakhapatnam, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

## ఇక సూపర్ ఫాస్ట్ గా అమరావతి నిర్మాణం...

### సీఎం చంద్రబాబు సమక్షంలో సీఆర్డీఏ-హడ్కో మధ్య ఒప్పందం



- అమరావతి నిర్మాణం దిశగా కీలక ముందడుగు
- రూ.11 వేల కోట్ల నిధులు అందించనున్న హడ్కో
- జనవరి 22న హడ్కో బోర్డు ఆమోదం తెలిపిన మేరకు ఒప్పందం

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ రాజధాని అమరావతి నిర్మాణం దిశగా మరో కీలక ముందుడుగు పడింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో నేడు సీఆర్డీఏ-హడ్కో మధ్య ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, హడ్కో సీఎండీ సంజయ్ కులశ్రేష్ఠ పాల్గొన్నారు. ఒప్పందం మేరకు ఏపీ రాజధాని అమరావతిలోని నిర్మాణాల కోసం రూ.11 వేల కోట్ల రుణం ఇవ్వనుంది. జనవరి 22న హడ్కో బోర్డు సమావేశంలో అమరావతికి నిధుల మంజూరుకు ఆమోదం లభించిన సంగతి తెలిసిందే. ఆ మేరకు నేడు హడ్కో... ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. త్వరలోనే హడ్కో నిధులు విడుదల చేయనుంది.

# రాజధానిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహం

- అమరావతిలో పొట్టి శ్రీరాములు భారీ విగ్రహం.. సీఎం చంద్రబాబు వెల్లడి
- పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ప్రకటన
- ఉండవల్లిలోని తన నివాసంలో నివాళులు అర్పించిన చంద్రబాబు




**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రా జాతిపిత, అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా అమరావతిలో 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ఈమేరకు ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో చంద్రబాబు ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి నారాయణ, దూండీ రాకేశ్ తదితరులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆమరణ దీక్షతో ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టిన మహనీయుడంటూ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తుచేశారు. ఆయన ఆమరణ దీక్షకు గుర్తుగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రాజధానిలో పొట్టి శ్రీరాములు స్మారక పార్కు ఏర్పాటు చేస్తామని చెప్పారు. నెల్లూరు జిల్లాలోని ఆయన స్వగ్రామాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. గ్రామంలో మ్యూజియం ఏర్పాటు, ఆధునిక ఉన్నత పాఠశాలను ఆయన పేరుతో నిర్మించనున్నట్లు చంద్రబాబు తెలిపారు. ప్రతి ఒక్కరూ పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో పనిచేయాలని, ప్రతి ఒక్కరూ 10 మంది తెలుగువారిని పైకి తేవాలని కోరారు. వచ్చే ఏడాది మార్చి 16 వరకు.. అంటే ఏడాది పాటు పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సీఎం చంద్రబాబు తెలిపారు.

## టెన్త్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

- నేటి నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలు
- పదహారు రోజుల పాటు జరగనున్న ఎగ్జామ్స్
- ఏపీలో పరీక్ష రాయనున్న 6.5 లక్షల మంది విద్యార్థులు



**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ లో సోమవారం నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9:30 గంటల నుంచి మ.12:45 గంటల వరకు పరీక్ష జరగనుంది. పదహారు రోజుల పాటు జరగనున్న ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 6,49,275 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. వీరికోసం 3,450 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఎండలు విపరీతంగా పెరిగిపోవడంతో పరీక్ష కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి సెంటర్ లో

వివరాలు 2లో..

## పదో తరగతి విద్యార్థులకు 'ఆల్ ది బెస్ట్' చెప్పిన ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్



- ఏపీలో మార్చి 17 నుంచి ఏప్రిల్ 1 వరకు టెన్త్ క్లాస్ పరీక్షలు
- టెన్త్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలన్న నారా లోకేశ్
- సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచన

**పెన్ పవర్ డెస్క్:**ఏపీలో నేటి నుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ 1 వరకు పరీక్షలు నిర్వహిం చనున్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. ఈ క్రమంలో, రాష్ట్రంలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. టెన్త్ క్లాస్ విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు

వివరాలు 2లో..

## శ్రీ పొట్టి శ్రీరాములు గారు చిరస్మరణీయులు

### జయంతి సందర్భంగా వైయస్ జగన్ హృదయపూర్వక నివాళులు



**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రులు ఉన్నంత కాలం శ్రీ పొట్టి శ్రీరాములు గారు చిరస్మరణీయులు అంటూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కొనియాడారు . ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆత్మార్పణం చేసిన ఆయన దృఢసంకల్పం, త్యాగనిరతి ఎప్పటికీ స్ఫూర్తిదాయకమన్నారు.

వివరాలు 2లో..

## జనసేన పార్టీని 'ఆంధ్ర మత సేన'గా మార్చారు

- ఇటీవల జనసేన ఆవిర్భావ సభలో పవన్ వ్యాఖ్యలు
- పవన్ వ్యాఖ్యలపై స్పందించిన షర్మిల
- పవన్ ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని నరనరానా జీర్ణించుకున్నట్టుందని విమర్శలు



**పెన్ పవర్ డెస్క్:**జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. ఇటీవల జనసేన ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యల పట్ల ఆమె స్పందించారు. పవన్ కల్యాణ్ ... చేగువేరా, గద్దర్ అన్న సిద్ధాంతాలకు నీళ్ళొదిలేశారని... ఇప్పుడు ఆయన మోదీ,

వివరాలు 2లో..

## పవనానందుల గొంతుక ఇప్పుడెందుకు మూగబోయింది?

- కాశీనాయన క్షేత్రం కూల్చివేతపై వైసీపీ ఆందోళన
- పవన్, లోకేశ్ ల మధ్య సమన్వయ లోపం ఉందంటూ భూమన విమర్శలు
- కూల్చివేత వెనుక దుష్టశక్తులు ఎవరో తేల్చాలని డిమాండ్




**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో కాశీనాయన క్షేత్రంలో కూల్చివేతల వెనుక ఉన్న దుష్ట శక్తులను వెలికి తీయాలని వైసీపీ అధికార ప్రతినిధి, మాజీ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ ల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలు సమస్యల్లో కూరుకుపోతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. కాశీనాయన క్షేత్రాన్ని కూల్చివేయడం

వివరాలు 2లో..

## పదో తరగతి పరీక్షలు రాస్తున్న నా యువ నేస్తాలకు శుభాకాంక్షలు

- ఏపీలో నేటి నుంచి టెన్త్ క్లాస్ ఎగ్జామ్స్
- సోషల్ మీడియా వేదికగా విషెస్ తెలిపిన సీఎం చంద్రబాబు
- మీపై మీరు నమ్మకం ఉంచితే విజయం తథ్యం అంటూ ఆశీస్సులు



**పెన్ పవర్ డెస్క్:**ఏపీలో నేటి నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యార్థులకు విషెస్ తెలిపారు. "పదో తరగతి పరీక్షల కు హాజరవుతున్న నా యువ నేస్తాలందరికీ శుభాకాంక్షలు. విద్యా ప్రస్థానంలో పరీక్షలనేవి కీలక మైలురాళ్లు. పరీక్షలపైనే దృష్టి పెట్టండి... గట్టిగా కృషి చేయండి...

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డి ఫెయిల్డ్ సీఎం అనిపించుకోవడం ఒక అన్నగా బాధ కలిగించింది

- రాష్ట్రంలో తాగడానికి నీళ్లు లేవన్న కేఏ పాల్
- నువ్వు భారత్ సమ్మిట్ పెడితే ఎవరొస్తారంటూ వ్యాఖ్యలు
- ప్రజల మీద ధ్యాస ఉంచాలంటూ హితవు

**పెన్ పవర్ డెస్క్:** ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శనాస్త్రాలు సంధించారు. రేవంత్ రెడ్డి 15 నెలల వ్యవధిలోనే ఫెయిల్డ్ సీఎంగా ముద్ర వేయించుకోవడం ఓ అన్నగా తనను బాధించిందని అన్నారు. "తమ్ముడూ రేవంత్ రెడ్డీ... ఇప్పుడే న్యూస్ లో

వివరాలు 2లో..



## మల్లన్న స్వామికి 50 వేల బోనాలతో తెలంగాణలోనే రెండో అతిపెద్ద జాతర..



**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణలోనే రెండో అతిపెద్ద మల్లన్న బోనాల జాతర జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం పెద్దపూర్ లో అంగరంగ వైభవంగా జరిగింది. కాముడి పౌర్ణమి మొదటి ఆదివారం నిర్వహించే బోనాల జాతరలో వేలాది మంది భక్తులు బోనాలతో పెద్దపూర్ వచ్చారు. కోరిన కోర్కెలు తీర్చే మల్లికార్జున స్వామిని స్థానికులతో పాటు చుట్టూ పక్కల జిల్లాలు, పక్క రాష్ట్రాల భక్తులు ఆరాధ్య దైవంగా కొలుస్తారు. మల్లన్నకు ఇష్టమైన ఆదివారం రోజున గత 29 ఏండ్లుగా గ్రామస్థులు ప్రతి ఆదివారం మాంసాహారం, మద్యం ముట్టుకోకుండా నియమ

వివరాలు 2లో..

## హిందీని ఏ రాష్ట్రంపై బలవంతంగా అమలు చేయబోం

**పెన్ పవర్ డెస్క్:**ఏ రాష్ట్రంపై కేంద్రం బలవంతంగా హిందీని రుద్దబోదన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. త్రిభాషా విధానంపై డీఎంకే రాజకీయం చేస్తుందన్నారు. రూపీ సింబల్ ను మార్చడం డీఎంకే దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు కిషన్ రెడ్డి. ఎన్నికల్లో లబ్ధి కోసమే డీఎంకే, కాంగ్రెస్ అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. డీఎంకే సర్కార్ పై తమిళనాడు ప్రజల్లో అసహనం పెరుగుతోందన్నారు. ఆల్ పార్టీ మీటింగ్ కూడా స్టాలిన్ ఎన్నికల ఎత్తుగడ అని విమర్శించారు కిషన్ రెడ్డి. ప్రాంతీయ భాషలు ప్రోత్సహించాలని మొదట నిర్ణయం తీసుకుంది మోదీ ప్రభుత్వమేనని చెప్పారు. రాజగోపాలచారి ఆలోచనతోనే త్రిభాషా సిద్ధాంతం అమల్లోకి వచ్చిందన్నారు. డీలిమిటేషన్ పై కాంగ్రెస్, డీఎంకే దివాళ కోరు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు కిషన్ రెడ్డి. వచ్చే ఎన్నికల కోసమే స్టాలిన్ ఆరాటపడుతున్నారు..అందుకే ప్రతీది రాజకీయం చేస్తున్నారని ఫైర్ అయ్యారు కిషన్ రెడ్డి.



## ఎడిటర్ వ్యూ

# మీరు వస్తానంటే.. నేను వద్దంటానా?

వైసీపీ అధినేత జగన్ పార్టీ కార్యాలయం గేట్లు ఓపెన్ చేస్తున్నారు. గతంలో పార్టీని వీడిన నేతలను ఒక్కొక్కరుగా చేరిపోయేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీని వీడి వెళ్లిన వారిని తిరిగి చేర్చుకునేందుకు కూడా జగన్ సిద్ధమయినట్లు తెలిసింది. ఈ మేరకు సంకేతాలను పంపారు. గత ఎన్నికలకు ముందు, తర్వాత వివిధ కారణాలతో పార్టీని వీడి అనేక మంది సీనియర్ నేతలు పార్టీని వీడి వెళ్లారు. సామాజికవర్గంగానే మాత్రమే కాకుండా ఆర్థికంగా బలమైన నేతలు కూడా పార్టీని వీడివెళ్లారు. అయితే ఇతర పార్టీలకు వెళ్లిన నేతలు అక్కడ ఆనందంగా లేరు. అక్కడ వారికి ప్రాధాన్యత దక్కడం లేదు. మరొక వైపు వైసీపీకి అంతో ఇంతో మళ్లీ గ్రాఫ్ పెరుగుతుందని భావించి తిరిగి వచ్చేందుకు సిద్ధమవుతున్నారని ప్రచారం జరగుతుంది.

**గత ఎన్నికలకు ముందు.. తర్వాత...**

గత ఎన్నికల సందర్భంగా సీట్లు దక్కని వాళ్లు, జగన్ పోకడలను నచ్చని వాళ్లు పార్టీని వదిలి వెళ్లిపోయారు. కూటమి ఏర్పాటుతో తమ ఓటమి ఖాయమయిందని నమ్మిన నేతలు భవిష్యత్ లో కూడా ఇదే పరిస్థితి ఉంటుందని భావించి తమ దారి తాము వెతుక్కున్నారు. జగన్ కూడా వెళ్లిపోయిన నేతలను ఎవరినీ ఆపలేదు. అలాగని రమ్మని పిలవడం లేదు. వారంతట వారు వస్తే మాత్రం తిరిగి పార్టీలో చేర్చుకుంటామని మాత్రం జగన్ సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. నిన్న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎవరైనా వస్తానంటే తాను కాదంటానా? అని నవ్వుతూ ఆయన అనడంతో పార్టీని వీడిన నేతలను తిరిగి చేర్చుకుంటారన్న నమ్మకం నేతల్లో పెరిగింది.

**ఆళ్లను చేర్చుకోవడంతోనే...**

ఆళ్ల రామకృష్ణారెడ్డి పార్టీని వీడి వెళ్లి వచ్చినా ఆయనను కూడా తిరిగి పార్టీలో చేర్చుకోవడాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. తాజాగా ఇప్పటికే రాయదుర్గం మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డిని పార్టీలోకి చేర్చుకునేందుకు జగన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు చెబుతున్నారు. గత ఎన్నికల్లో టిక్కెట్ దక్కకపోవడంతో కాపు రామచంద్రారెడ్డి వైసీపీని వీడి కాంగ్రెస్ లో చేరిపోయారు. తిరిగి ఆయన వస్తానని కబురు పంపడంతో జగన్ అందుకు అంగీకరించారంటున్నారు. ఒక ఫైన్ మార్నింగ్ కాపుకు వైసీపీ కండువా కప్పేందుకు సిద్ధమవుతున్నారు. కాపు రామచంద్రారెడ్డితో పాటు మరికొందరు నేతలు కూడా రాయలసీమ ప్రాంతం నుంచి వచ్చేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది.

**తూ.గో నేత ఒకరిని...**

అంటే కూటమి పార్టీకి చెందిన నేతలు ఎవరూ రారు. ఒకవేళ వచ్చినా ఎన్నికలకు ముందు మాత్రమే వస్తారు. తూర్పుగోదావరి జిల్లాలో అసంతృప్తిగా ఉన్న ఒక నేతను పార్టీలో చేర్చుకోవడానికి కూడా జగన్ దూతలను పంపినట్లు తెలిసింది. గత ఎన్నికలలో ఆయనకు టిక్కెట్ రాకపోవడంతో పాటు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా తగిన ప్రాధాన్యత దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్నారని గ్రహించి దూతలను పంపారని సమాచారం. దీంతో పాటు ఇతర పార్టీల నేతలను కూడా పార్టీలోకి తీసుకుంటారని చెబుతున్నారు. కాంగ్రెస్ నుంచి కూడా అనేక మంది నేతలు వచ్చేందుకు సిద్ధమవుతున్నారని చెబుతున్నారు. మొత్తం మీద ఫ్యాన్ పార్టీకి త్వరలో చేరికలు ఉంటాయన్న ప్రచారం జోరుగా సాగుతుంది.ఖ

# రేవంత్ రెడ్డి ఫెయిల్డ్ సీఎం అనిపించుకోవడం ఒక అన్నగా బాధ కలిగించింది

- మొదటి పేజీ తరువాయి

చూశాను. నువ్వు మీడియా రిపోర్టర్స్ ని అటాక్ చేయడం, అంతేకాకుండా 10 సంవత్సరాల వరకు నేనే ముఖ్యమంత్రిగా ఉంటానని చెప్పడం చూశాను. ఇవాళ కనీసం తాగటానికి మంచి నీళ్లు లేవు. అమీర్ పేటలో నీళ్ల కోసం ట్యాంకర్ ని తెప్పించుకుంటున్నాం. హైదరాబాదులో కోటి 20 లక్షల మంది ఉన్నారు. తెలంగాణలో నాలుగు కోట్ల మంది ఉన్నారు. ఇప్పుడు మార్చి లోనే నీళ్లు లేవంటే మరి ఏప్రిల్, మే, జూన్ లో పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచించు. ఇప్పుడు నువ్వు ఏదో భారత్ సమిట్ పెడితే ఎవరు వస్తారు? ఒక్కసారి అర్థం చేసుకో... దేవుడు మనల్ని ఎందుకు కలిపాడు? నేను పోటీ చేయకుండా వరంగల్లో నీకు ఎందుకు మద్దతు ఇచ్చాను...? రాష్ట్రాన్ని బాగు చేయడానికి, అప్పులు తీర్చడానికి, అభివృద్ధి చేయడానికి, మంచి చేయడానికి... మరి నువ్వేం చేస్తున్నావ్...? బీజేపీ వాళ్ళని గెలిపిస్తున్నావ్... అలాగే రాహుల్ గాంధీకి, కాంగ్రెస్ కి మూటలు మోస్తున్నావ్ అని అందరూ చెబుతున్నారు. ఇప్పుడు దోచుకోవడం, దాచుకోవడం, పంచిపెట్టడమేనా లేదా ప్రజల మీద ధ్యాస ఉందా? నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటున్నారు... రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు... మంచి నీళ్ల కొరత ఏర్పడుతోంది... విద్యా, వైద్యం అన్నది కనిపించట్లేదు ఈ కొద్ది కాలంలోనే నువ్వు ఇంత ఫెయిల్డ్ ముఖ్యమంత్రి అయితే ఒక అన్నగా, ఒక శాంతి దూతగా, నీ అడ్వైజర్ గా నాకు ఎంత బాధేస్తుంది?" అంటూ కేఏ పాల్ వ్యాఖ్యానించారు.

# పవనానందుల గొంతుక ఇప్పుడెందుకు మూగబోయింది?

- మొదటి పేజీ తరువాయి

అంటే హిందూ ధర్మం గుండెపై బుల్డోజర్లతో దాడి చేయడమేనని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. అటవీ శాఖ పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో పనిచేస్తుండగా, అటవీశాఖ అధికారులే కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు చేపట్టారని వెల్లడించారు. మరి, సనాతన ధర్మ పరిరక్షణ గురించి మాట్లాడే పవనానంద స్వామి వారి గొంతుక ఇప్పుడెందుకు మూగబోయిందని భూమన నిలదీశారు. గతంలో తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనపై స్పందించిన పవన్, ఇప్పుడు కాశినాయన క్షేత్రం విషయంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.పైగా, మంత్రి నారా లోకేశ్ క్షమాపణ చెప్పడం, ఆయనే క్షేత్రాన్ని పునర్ నిర్మిస్తానని చెప్పడం వారి మధ్య వైరుధ్యాలకు నిదర్శనమని భూమన అన్నారు. సోషల్ మీడియాలో వీరి మధ్య ఉన్న విభేదాలు బహిరంగ రహస్యమేనని ఆయన గుర్తు చేశారు. గతంలో ఆలయాలను కూల్చిన వారే ఇప్పుడు కాశీనాయన

క్షేత్రంపై దాడి చేశారని ఆయన ఆరోపించారు.టైగర్ జోన్ పరిధిలో ఉందని దేవాదాయ శాఖ మంత్రి చెప్పడం చూస్తుంటే శ్రీశైలం క్షేత్రాన్ని కూడా కూల్చివేస్తారేమోనని అనుమానం కలుగుతోందని భూమన అన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ క్షేత్రాన్ని అటవీ చట్టాల నుంచి మినహాయించాలని కేంద్రానికి లేఖ రాశారని ఆయన గుర్తు చేశారు. పవన్ కల్యాణ్ ఆదేశాలు లేకుండానే కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు జరిగాయా? అని ఆయన ప్రశ్నించారు. బీజేపీ కూడా ఈ విషయంపై ఎందుకు స్పందించడం లేదని ఆయన నిలదీశారు.

కూటమి పాలనలో హిందూ ధర్మానికి గడ్డుకాలం వచ్చిందని, వైసీపీ ప్రభుత్వంపై నిందలు వేయడమే వారికి తెలుసని భూమన విమర్శించారు.

# మల్లన్న స్వామికి 50 వేల బోనాలతో తెలంగాణలోనే రెండో అతిపెద్ద జాతర..

- మొదటి పేజీ తరువాయి

నిష్టలతో ఉంటారు. ఆదివారం ( మార్చి 16 ) మల్లన్న ఆలయంలో ఉదయం నుండే భక్తులు పోటెత్తారు.

ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఛత్తీస్ గడ్ ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామి వారి దర్శనానికి బారులు తీరారు. పట్నాలు వేసి, మల్లికార్జునుడికి ఇష్టమైన బోనాలను భక్తులు నైవేద్యంగా సమర్పించి, మొక్కులు చెల్లించారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయింది. ఉపవాస దీక్షలతో భక్తులు స్వామి వారిని దర్శించుకొని, పట్నాలు వేసి, నిలువెత్తు బంగారం (బెల్లం) తులాభారం, వందల సంఖ్యలో గొర్రె పిల్లలను మల్లన్నకు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే ఇష్టమైన గూడాన్నం, పరమాన్నం బోనాలు తీసి, ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. శివసత్తుల ఆటలు, ఒగ్గు కళాకారుల డప్పు మోతలతో

ఆలయ పరిసరాలు సందడిగా కనిపించాయి. నైవేద్యం వండి స్వామి వారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు. సాయంత్రం ఒకేసారి సుమారు 50 వేలకు పైగా బోనాలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. స్వామి వారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. బోనాల శోభాయాత్ర అనంతరం రథోత్సవం జరిపారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి నర్సింగరావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా డీఎస్పీ రాములు ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# 9 నెలల తర్వాత సునీతా విలియమ్స్ ముఖంలో ఆనందం... మాటల్లో వర్ణించలేం!

### ఐఎస్ఎస్ లో చిక్కుకుపోయిన సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్

### భూమికి తిరిగి వచ్చేందుకు 9 నెలలుగా నిరీక్షణ

### ఎట్టకేలకు ఐఎస్ఎస్ ను చేరుకున్న డ్రాగన్ వ్యోమనౌక

మనం కాసేపు ఏదైనా పని చేస్తేనే బోర్ ఫీలవుతుంటాం. ఒంటరిగా ఉంటే ఆ విసుగు మరింత ఎక్కువగా ఉంటుంది. పాపం... అమెరికా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ఏకంగా 9 నెలల పాటు మూడో మనిషి లేకుండా గడపడం ఎంత దుర్భరమో చెప్పలేం. ఓ అంతరిక్ష మిషన్ కోసం రోదసిలోని ఐఎస్ఎస్ కు వెళ్లిన సునీతా, విల్మోర్... వారిని తిరిగి తీసుకువచ్చే వ్యోమనౌకలో సాంకేతిక లోపం తలెత్తడంతో అక్కడే చిక్కుకుపోయారు. ఇన్నాళ్లకు, వారి నిరీక్షణ ఫలించి డ్రాగన్ వ్యోమనౌక ఐఎస్ఎస్ ను చేరుకుంది.




ఆ వ్యోమనౌక ద్వారా ఐఎస్ఎస్ కు చేరుకున్న క్రూ-10 వ్యోమగాములను చూశాక సునీతా విలియమ్స్ ఆనందం వర్ణనాతీతం. ఆమె ముఖం నవ్వులతో వెలిగిపోయింది. సునీతా వారిని ఆప్యాయంగా హత్తుకుని ఐఎస్ఎస్ కు స్వాగతం పలికారు. కెమెరాతో ఫొటోలు తీసుకుంటూ, డ్యాన్స్ చేస్తూ ఉత్సాహంగా కనిపించారు. దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

## 20 ఏళ్ల కిందట తప్పిపోయి... ఇన్నాళ్లకు కుటుంబ సభ్యులను కలుసుకున్న వృద్ధుడు

పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన అప్పారావు అనే వృద్ధుడు 20 ఏళ్ల కిందట తప్పిపోయి, అధికారుల చొరవతో ఇన్నాళ్లకు మళ్లీ తన కుటుంబ సభ్యుల చెంతకు చేరాడు. పార్వతీపురం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆ వృద్ధుడ్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. అప్పారావు 20 ఏళ్ల కిందట తమిళనాడులో రైల్వే స్టేషన్ లో తప్పిపోయాడు. రైలు దిగిన అప్పారావు, రైలు వెళ్లిపోవడంతో అక్కడే చిక్కుకుపోయాడు. నిరక్షరాస్యుడైన అప్పారావు, ఎటు వెళ్లాలో తెలియక, తమిళనాడులోనే ఓ రైతు వద్ద గొర్రెల కాపరిగా పనిలో చేరాడు. తన కుటుంబ సభ్యులను కలుసుకోవడం అతడి శక్తికి మించిన పనైంది. దాంతో ఆ ఆశలు వదిలేసి, ఆ రైతు వద్ద వెట్టిచాకిరీలో కొనసాగాడు. కాగా, జనవరిలో తమిళనాడులో అధికారులు కూలీల వివరాలు సేకరిస్తుండగా, అప్పారావు వ్యవహారం బయటపడింది. వారు అప్పారావు తప్పిపోయిన విషయాన్ని ఏపీ అధికారులకు తెలియజేశారు. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్... అప్పారావు విషయాన్ని అతడి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. అప్పారావును తమిళనాడు నుంచి తీసుకువచ్చి కుమార్తె సాయమ్మకు అప్పగించారు.

అటు, అప్పారావుతో వెట్టిచాకిరీ చేయించుకున్న రైతు నుంచి తమిళనాడు ప్రభుత్వం రూ.2 లక్షలు వసూలు చేసింది. ఆ మొత్తానికి మరో రూ.30 వేలు కలిపి మొత్తం రూ.2.30 లక్షల చెక్ ను అప్పారావుకు అందజేసింది. రెండు దశాబ్దాల తర్వాత తండ్రిని కలవడం ఆనందంగా ఉందని అప్పారావు కుమార్తె సాయమ్మ వెల్లడించింది.

# శ్రీ పొట్టి శ్రీరాములు గారు చిరస్మరణీయులు

- మొదటి పేజీ తరువాయి

శ్రీ పొట్టి శ్రీరాములుగారి జయంతి సందర్భంగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి హృదయపూర్వక నివాళులు అర్పిస్తూ తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు.

## పదో తరగతి పరీక్షలు రాస్తున్న నా యువ నేస్తాలకు శుభాకాంక్షలు

- మొదటి పేజీ తరువాయి

సమయాన్ని సద్వినియోగం చేసుకోండి. మీపై మీరు నమ్మకం ఉంచాలన్న విషయం మర్చిపోవద్దు... విజయం దానంతట అదే వస్తుంది" అంటూ చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో పదో తరగతి పరీక్షలు రేపు (మార్చి 17) ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 1 వరకు ఈ పరీక్షలు జరుగుతాయి. టెన్త్ పబ్లిక్ ఎగ్జామ్స్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనున్నారు.

## పదో తరగతి విద్యార్థులకు 'ఆల్ ది బెస్ట్' చెప్పిన ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్

- మొదటి పేజీ తరువాయి

సాధించాలని కోరుకుంటున్నానని ఆల్ ది బెస్ట్ చెప్పారు. విద్యార్థులు నియమనిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని లోకేశ్ సూచించారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షలు పూర్తి చేయాలని అన్నారు. కాగా, ఏపీలో ఈసారి పదో తరగతి పరీక్షలకు మొత్తం 6,49,275 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3,450 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ఎగ్జామ్ సెంటర్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు మొత్తం 6 సబ్జెక్టులకు గాను 7 పేపర్లు పరీక్షలు రాయాల్సి ఉంటుంది.

## జనసేన పార్టీని 'ఆంధ్ర మత సేన'గా మార్చారు

- మొదటి పేజీ తరువాయి

అమిత్ షా సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకున్నారని విమర్శించారు. పవన్ మాటలు చూస్తుంటే ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని నరనరాన జీర్ణించుకున్నట్టు కనిపిస్తోందని పేర్కొన్నారు. జనసేన పార్టీని 'ఆంధ్ర మత సేన' పార్టీగా మార్చారని వ్యాఖ్యానించారు. "జనసేన... జనం కోసం పుట్టిన పార్టీ అని చెప్పి ఒక మతానికి అజెండాగా మార్చడం దారుణం. సర్వమత సమ్మేళనంగా విరాజిల్లుతున్న ఆంధ్ర రాష్ట్రంలో విభజించు పాలించు అన్నట్లుగా మీ వైఖరి ఉండటం విచారకరం. పార్టీ పెట్టి 11 ఏళ్లు పోరాడి, ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి, మతం రంగు పూసుకుని, ఒకరి ప్రయోజనాలే లక్ష్యం అన్నట్లుగా మాట్లాడటాన్ని కాంగ్రెస్ పార్టీ తరఫున ఖండిస్తున్నాం. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలతో పుట్టిన పార్టీ అని చెప్పి, మత పిచ్చి బీజేపీ ఆశయాలను అలవరుచుకోవడం దురదృష్టకరం. ఉప ముఖ్యమంత్రి పవన్ ఇప్పటికైనా మేల్కొని, బీజేపీ మైకం నుంచి బయట పడాలి" అని షర్మిల హితవు పలికారు.

## టెన్త్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

- మొదటి పేజీ తరువాయి

వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు చేర్చేందుకు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. అంతేకాకుండా పదో తరగతి హాల్ టికెట్ చూపించి ఏ బస్సులోనైనా ఉచితంగా ప్రయాణించే సదుపాయం కల్పించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని పలు స్వచ్ఛంద సంస్థలు కూడా పదో తరగతి విద్యార్థుల కోసం రవాణా సౌకర్యాలను కల్పిస్తున్నాయి.

## బెట్టింగ్ యాప్స్ వ్యవహారం... యూట్యూబర్ హర్షసాయిపై కేసు నమోదు

### బెట్టింగ్ యాప్స్ ను సీరియస్ గా తీసుకున్న వీసీ సజ్జనార్

### గట్టిగా ప్రచారం చేస్తూ ప్రజల్లో అవగాహన కలిగించే ప్రయత్నం

### హర్షసాయిపై సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారని వెల్లడి

బెట్టింగ్ యాప్స్ పైనా, బెట్టింగ్ యాప్స్ కు ప్రచారం చేసే వారిపైనా తెలంగాణ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ పోరాటం ఓ రేంజిలో కొనసాగుతోంది. తాజాగా, ప్రముఖ యూట్యూబర్ హర్షసాయిపై కేసు నమోదైంది.ఈ విషయాన్ని సజ్జనార్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తూ మాట్లాడినందునే అతడిపై సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు.ఇటీవల హర్షసాయి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, బెట్టింగ్ యాప్స్ ను తాను ప్రమోట్ చేయకపోతే ఇతరులు ప్రమోట్ చేస్తారని... ఆ డబ్బును ఎందుకు పోగొట్టుకోవడం... అందుకే బెట్టింగ్ యాప్స్ కు ప్రచారం కల్పిస్తున్నానని చెప్పాడు. అంతేకాదు, ఆ విధంగా వచ్చిన డబ్బును పేదలకు పంచుతున్నానని వెల్లడించాడు. ఈ వీడియోను చూసిన సజ్జనార్... హర్షసాయిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# క్వాటర్ బ్రాందీ పై పది రూపాయలు అదనం

**వై రామవరం, పెన్ పవర్, మార్చి 16 :** మద్యం దుకాణాలలో క్వాటర్ బ్రాందీ పై పది రూపాయలు అదనంగా తీసుకుంటున్నారని మందుబాబులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వమే మద్యం ధరలు కొన్ని బ్రాండ్లపై పెంచిందని పెంచిన ధరలు ఎమ్మార్పీ రేటు సీసాల పై ప్రింట్ కాలేదని బ్రాందీ షాప్ యజమానులు అంటున్నారని తెలిపారు. ఎమ్మార్పీ ధరలకే మద్యం అమ్మకాలు సాగిస్తున్నామని అంటున్నారని ప్రకటనలకు అమ్మకాలకు పొంతన లేదని మందుబాబులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై రంపచోడవరం ఎక్సైజ్ సీఐ శ్రీధర్ ను ఫోన్లో వివరణ కోరగా కొన్ని బ్రాండ్లపై తొమ్మిది నుండి 14 శాతం వరకు రేట్లు పెంచారని తెలిపారు. కొత్త రేట్లు పెంచే సమయానికే ఓల్డ్ స్టాకు వచ్చి ఉంటుందని అన్నారు. షాపు పక్కనే ఎమ్మార్పీ రేట్ల లిస్ట్ ఉంటుందని దాన్ని ప్రకారమే అమ్మకాలు సాగించాలని తెలిపారు.



# కార్మికుల భద్రతతోనే వికసిత్ భారత్, స్వర్ణాంధ్రప్రదేశ్ కల సాకారం

**కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**

**కాకినాడ. పెన్ పవర్ మార్చి 16 :**కార్మిక లోకపు కల్యాణానికి శ్రామిక లోకపు సౌభాగ్యానికి కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉందని, పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల భద్రత, ఆరోగ్యానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందిని రాష్ట్ర కార్మిక ఫ్యాక్టరీస్, బాయిలర్స్ ఇన్సూరెన్స్, మెడికల్ సర్వీస్ శాఖల మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.

ఆదివారం కాకినాడ వాకలపూడి పెద్దాపురం ఇండస్ట్రీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 54వ జాతీయ భద్రత వారోత్సవాలు పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీస్, బాయిలర్స్ ఇన్సూరెన్స్, మెడికల్ సర్వీస్ శాఖల మంత్రి వాసంశెట్టి సుభాష్ ముఖ్యఅతిథిగా హాజరై అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కోరమండల్, ఓఎన్జిసి, రిలయన్స్, జెమిని ఇడుపులయిల్స్, రైస్ మిల్స్ అసోసియేషన్స్, ఇతర వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న సిబ్బంది, కార్మికులతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. కాకినాడ రాజా ట్యాంక్ -వివేకానంద పార్కు వద్ద నుంచి ప్రారంభమైన ఈ అవగాహన ర్యాలీ వివేకానంద పార్క్, మెయిన్ రోడ్డు మీదుగా ఎస్ఆర్ఎంటీ ఫంక్షన్ హాలు వరకు సాగింది. డిపార్ట్మెంట్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఎంటీ హాల్ ఆవరణంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రారంభించారు. మిషన్ గార్డింగ్, విద్యుత్ భద్రత, పరిశ్రమల్లో అత్యవసర సమయాల్లో వినియోగించి వాహనాలు, ట్యాంక్ ఫామ్ భద్రత కొరకు సెన్సార్లు వినియోగం, అమ్మోనియా రిఫ్రిజిరేషన్ భద్రత, పరిశ్రమల్లో పని చేస్తున్న కార్మికులు సేఫ్టీ పరికరాల స్టాల్స్ ను ఈ సందర్భంగా మంత్రి పరిశీలించి, పరికరాలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎంటీ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో మంత్రి వాసంశెట్టి సుభాష్.. ఏపీ ఫ్యాక్టరీస్ డైరెక్టర్ డి.చంద్ర శేఖర్ వర్మ, ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్ భావన, జిల్లా అగ్నిమాపక అధికారి పీవీఎస్ రాజేష్ వివిధ పరిశ్రమల ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. రైస్ మిల్లులో భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కర్మాగారముల శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన రైస్ మిల్లులు- భద్రత పుస్తకాన్ని మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 54 వ జాతీయ భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని కార్మికులతో పాటు సామాన్య ప్రజానీకంలో కూడా భద్రత పట్ల అవగాహన కల్పించే మహత్తరమైన బాధ్యతను తమపై వేసుకుని ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి ముందుకొచ్చానన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఐఎల్ఏ వాకలపూడి, ఐఏఎల్ఏ పెద్దాపురం ఇండస్ట్రీస్ అసోసియేషన్ ప్రతినిధులకు, జిల్లా ఫ్యాక్టరీస్ అధికారులను మంత్రి ఈ సందర్భంగా అభినందనలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యంగా జాతీయ భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని నా కార్మిక లోక కుటుంబ సభ్యులందరినీ నేరుగా కలుసుకోవడం తనకు చాలా ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి ఈ రాష్ట్రంలో ఉన్న కార్మికులంతా నా కుటుంబ సభ్యుల గా భావిస్తున్నాను. నా కుటుంబ సభ్యుల భద్రత నా బాధ్యతగా భావిస్తున్నాని ఆయన పేర్కొన్నారు. అందుకే అందరికీ భద్రత పైన అవగాహన కల్పించే ఉద్దేశంతోనే ఈ భద్రతా వారోత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించిన ఆయన వివరించారు. ఈ వారోత్సవాలలో భాగంగా కేవలం కార్మికులకే కాకుండా సామాన్య ప్రజానీకానికి, విద్యార్థులందరికీ కూడా భద్రత పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో పాఠశాలల్లో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. 54వ జాతీయ భద్రత వారోత్సవాలను వికసిత్ భారత్ కి భద్రతా మరియు క్షేమం చాలా కీలకం అనే నినాదంతో ప్రారంభించడం జరిగిందన్నారు. కార్మికులు భద్రంగా ఆరోగ్యంగా ఉంటేనే రాష్ట్రం భద్రంగా ఉంటుందని, కార్మికుల భద్రతతోనే వికసిత్ భారత్, స్వర్ణాంధ్రప్రదేశ్ కల సాకారం అవుతుందని అని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఈ కలను నిజం చేసే బాధ్యత అన్ని పరిశ్రమల యాజమాన్యాలు, కార్మికులు, అధికారులపైన ఉందన్నారు. పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికుల భద్రత, ఆరోగ్యం పట్ల యాజమాన్యాలు మరింత బాధ్యత తీసుకోవాలన్నారు. అందుకే రోజు తప్పకుండా భద్రతా ప్రతిజ్ఞను పాటించి దానిపైన అవగాహన కలిగించాలన్నారు. అలాగే భద్రత నియమాలని చాలా సరళమైన భాషలో కార్మికులందరికీ అర్థమయ్యేలా స్థానిక భాషలలో రూపొందించాలని మంత్రి సూచించారు. రసాయన పరిశ్రమల్లో పనిచేసే కార్మికులందరికీ రసాయనాల పట్ల, వాటి వలన జరిగే ప్రమాదాల పట్ల శిక్షణా తరగతులను నిర్వహించాలని, ప్రమాదాల్ని ముందుగానే పసిగట్టి నివారించేటట్లు టెక్నాలజీని వాడుకోవాలన్నారు. ప్రతి పరిశ్రమలోను భద్రత సెన్సార్ ను ఏర్పాటు చేయాలన్నారు. కార్మికులందరూ తప్పనిసరిగా సేఫ్టీ కిడ్స్ వేసుకునే పని ప్రాంతాల్లో తిరగాలన్నారు. మీరు అశ్రద్ధగా ఉంటే మీతో పాటు చుట్టుపక్కల కార్మికుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉందని గుర్తించాలన్నారు. మీరు క్షేమంగా తిరిగి రావాలని మీ కుటుంబం మీ కోసం వేయికళ్లతో ఎదురుచూస్తుందన్న విషయాన్ని కార్మికులు ఎప్పుడూ గుర్తుంచుకోవాలనీ మంత్రి గుర్తు చేశారు. ప్రాణాలతో చెలగాటం ఆడే ప్రదేశాల్లో సరదాలు చేయకూడదనీ కార్మికులకు మంత్రి హితవు పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు గురించి సలహాలు ఇవ్వడానికి వసుధ మిశ్రా నేతృత్వంలో ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ కమిటీ రిపోర్ట్ ఒక నెలలో కొలిక్కి వస్తుందనీ, ఆ కమిటీ రిపోర్ట్ ఆధారంగా అన్ని భద్రతా చర్యలను తూచా తప్పకుండా పాటించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ రకంగా యాజమాన్యాలు, కార్మికులు, ప్రభుత్వ యంత్రాంగము అందరూ కలిసి జీరో యాక్సిడెంట్స్ అనే నినాదంతోనే ముందుకు వెళ్లాల్సిందిగా మంత్రి కోరారు. కార్మిక లోకపు కల్యాణానికి శ్రామిక లోకపు సౌభాగ్యానికి కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉంటుందని ఆయన తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ మంత్రి వాసంశెట్టి ధన్యవాదాలు తెలిపారు. కాకినాడ పట్టణంలో బధిర విద్యార్థులను దత్తత తీసుకోవడంతో పాటు భవనం మరమ్మత్తులు, అదనపు గది నిర్మాణానికి ముందుకు వచ్చిన జెమినీ యుబిల్స్ యాజమాన్యాన్ని మంత్రి ప్రత్యేకంగా అభినందిచారు.

54వ జాతీయ భద్రత వారోత్సవాలు పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మంత్రి వాసంశెట్టి సుభాష్ చేతుల మీదుగా జ్ఞాపికలు, ప్రశంస పత్రాలు అందజేశారు.

కార్యక్రమంలో కాకినాడ జిల్లా ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ డి రాధాకృష్ణ, ఇన్స్పెక్టర్ ఏ. మురళీకృష్ణ, కాకినాడ జిల్లా కార్మిక శాఖ అదనపు కమిషనర్ బుల్లురాణి, పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్. గణపతి, జిల్లా బాయిలర్స్ ఇన్స్పెక్టర్ రాంబాబు, వాకలపుడి, పెద్దాపురం ఇండస్ట్రీస్ అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# పదవతరగతి పరీక్ష లకు సర్వం సిద్ధం.

## రేపటి నుండి ఎస్ ఎస్ సి పబ్లిక్.



**మండపేట. పెన్ పవర్. మార్చి 16:**విద్యార్థి దశ లో దిశా దశ నిర్దేశించే పదవ తరగతి పరీక్షలు సోమవారం నుండి ఆరంభం కానున్నాయి. ఇటు విద్యార్థుల్లో అటు తలిదండ్రుల్లో ఒకటే టెన్షన్. తమ చిన్నారి పరీక్షలు ఎలా రాస్తాడా అనేదే వారి బెంగ. ఈ నేపథ్యంలో మండపేట మండలం, టౌన్ లో పరీక్షలకు సర్వం సిద్ధం చేశారు.మండపేట మండలం విద్య శాఖాధికారి నాయుడు రామచంద్రరావు ఏర్పాట్లు కు సంబందించిన వివరాలు వెల్లడించారు. టౌన్ రూరల్ కలిపి మొత్తం 1778 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. 934 ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు , ప్రైవేటు పాఠశాల విద్యార్థులు 844 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. మొత్తం 1778 మంది వున్నారు. వీరిలో 867 బాలురు, 911మంది బాలికలు వున్నారు. మొత్తం తొమ్మిది పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండపేట టౌన్ లో నాలుగు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఏడిద రోడ్ లోని శ్రీ వేగుళ్ళ సూర్యారావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పోలీస్ స్టేషన్ వద్ద గల డాక్టర్ పాలడుగు సత్యవతి చంద్రమౌళి జెడ్పీ హైస్కూల్, సెయింట్ ఆన్స్ స్కూల్, గుమ్మిలేరు రోడ్డులోని భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండపేట రూరల్ కు సంబందించి మొత్తం ఐదు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.

రూరల్ లో ఏడిద జెడ్పీ హైస్కూల్, ద్వారపూడి లోని జెడ్పీ బాలుర, జెడ్పీ బాలికల హై స్కూల్ లో కేంద్రాలు ఉన్నాయి. తాపేశ్వరం లో శ్రీ పోలిశెట్టి సత్తిరాజు భూషణం జెడ్పీ హైస్కూల్, తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్ ల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం తొమ్మిదిన్నర నుండి 12.45 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. విద్యార్థులు స్కూల్ యూనిఫారం లు వేసుకోకూడదు. సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి.

జబ్లింగ్ విధానం అమలు చేస్తున్నారు. ఓపెన్ స్కూల్ విద్యార్థులకు మూడు సెంటర్లు ఏర్పాటు చేశారు. మండపేట వేగుళ్ల సూర్యారావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, డాక్టర్ పాలడుగుల చంద్రమౌళి సత్యవతి ప్రభుత్వ జడ్పీ హైస్కూల్, భాష్యం స్కూల్ లలో ఈ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఓపెన్ స్కూల్ నుండి 144 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఎండ తీవ్రత ను దృష్టి లో ఉంచుకొని ఆయా కేంద్రాల్లో ప్రతి తరగతి గది వద్ద మంచినీటి సౌకర్యం కల్పించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సి సి కెమరా నిఘా లో ఫ్లేయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు పరీక్షల నిర్వహణ పరిశీలిస్తారు. టౌన్, రూరల్ సీఐ లు పి దొర రాజు, దారం సురేష్ ల నేతృత్వం లో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తారు.

# ప్రభుత్వ భవనాల్లో అసాంఘిక కార్యకలాపాలు





**గోకవరం పెన్ పవర్ మార్చి 16:** లక్షలాది రూపాయలు ప్రజల సొమ్మును ఖర్చుచేసి నిర్మించి ఆలనా పాలనా లేకుండా వదిలేసిన ప్రభుత్వ భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారాయి. గత ప్రభుత్వంలో మండలంలో వివిధ గ్రామాల్లో రైతుభరోసా, విలేజ్ క్లినిక్ వంటి భవనాలు నిర్మించారు. అయితే కొన్ని భవనాలలో ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించడం లేదు. మరి కొన్ని భవనాల నిర్మాణం అసంపూర్తిగా ఉన్నాయి. అయితే ప్రభుత్వం మారాక ప్రభుత్వ ప్రాధాన్యతలను బట్టి కొన్ని భవనాల్లో కార్యకలాపాలు ప్రారంభించలేదు. ఎటువంటి కార్యకలాపాలు నిర్వహించని ఈ ప్రభుత్వ భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. భవనాలు చుట్టూ పిచ్చి మొక్కలు ,తుప్పలు మొలిచి శిధిలమయ్యే పరిస్థితి ఏర్పడింది. సంబంధిత శాఖ అధికారులు గానీ గ్రామపంచాయతీ గాని ఆ భవనాలకు రక్షణ కల్పించడం లేదు. కనీసం భవనాలకు తాళాలు కూడా వేయడం లేదు. లక్షలాది రూపాయలు ప్రజాధనం ఖర్చు చేసి నిర్మించిన భవనాలను వినియోగంలోకి తీసుకువచ్చి వాటిని కాపాడవలసిన బాధ్యత అధికారులు ప్రజాప్రతినిధులపై ఉందని ప్రజలు అంటున్నారు.

# చెత్త నుండి సంపద కేంద్రాలు రాష్ట్రంలో ఎక్కడ సక్రమంగా పనిచేయడం లేదు

**వై రామవరం, పెన్ పవర్, మార్చి 16:** చెత్త నుండి సంపద సృష్టించే కేంద్రాలు రాష్ట్రంలో ఎక్కడ సక్రమంగా పనిచేయడం లేదని వై. రామవరం ఈవో( పీ.ఆర్ ఆర్.డి) శివకుమార్ తెలిపారు.

చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలలో ప్లాస్టిక్ కవర్లు అనే శీర్షికన పెన్ పవర్ దినపత్రికలో శనివారం వెలువడిన కథనంపై ఈవో (పీ ఆర్ ఆర్ డి) స్పందించారు. గతంలో నిర్మించిన ఎస్ డబ్ల్యూ పిసి రాష్ట్రంలో ఎక్కడ సక్రమంగా పనిచేయడం లేదని తెలిపారు. ఇప్పటి ప్రభుత్వం పారిశుద్ధ్యమునకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం మండలంలో ఉన్న ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లు రిపేర్లు చేస్తున్నారని తెలిపారు. మండలంలో చవిటి దిబ్బలు గ్రామపంచాయతీలో ఉన్న ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ పూర్తయిందని, ప్రస్తుతం పొడి చెత్తను సేకరిస్తున్నామని తెలిపారు. ఈ షెడ్లలో త్వరలో వర్మి కంపోస్ట్ తయారు చేయాలని సంబంధిత కార్యదర్శి సర్పంచులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని శివకుమార్ తెలిపారు.

పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్



# అమరజీవికి ఘననివాళులు అర్పించిన ఎస్పీ బిందు మాధవ్

**కాకినాడ. పెన్ పవర్ మార్చి 16 :**అమరజీవి కీ. శే. పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్భంగా చిత్ర పటానికి నివాళులర్పించిన కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్,అమరజీవి పొట్టి శ్రీరాములు 125 వ జయంతి సందర్భంగా కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో వారి చిత్రపటాన్ని పుష్ప మాలాంకృతం చేసి,అంజలి ఘటించి నివాళు లర్పించిన జిల్లా ఎస్పీ ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి పరిపాలన ఎం.జె వి భాస్కరరావు,డీఎస్పీ ఏఆర్ శ్రీహరి రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# కోడిపందాలపై దాడి నలుగురు అరెస్ట్




**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 16:** జగ్గంపేట మండలం మన్యంవారిపాలెం గ్రామంలో కోడిపందాలు జరుగుతున్నట్లు సమాచారం రావడంతో ఆదివారం జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు తన సిబ్బంది తో దాడి చేశారు. ఈ దాడిలో నలుగురిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.1020 నగదు, రెండు కోళ్ళు, రెండు కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేశామన్నారు.

# మండలంలో పదివ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం...

- మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాలు..
- ఎంఈఓ సత్తిరెడ్డి..

**అనపర్తి,పెన్ పవర్,మార్చి 16 :** రాష్ట్రంలో నేటినుంచి ప్రారంభమయ్యే పదో తరగతి వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు మండలంలోని నాలుగు పరీక్షా కేంద్రాలలో ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశామని నల్లమిల్లి సత్తిరెడ్డి పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లు తదితర అంశాలపై ఆయన విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులు భయం వీడి పరీక్షలను రాయాలని, మాస్ కాపీ
యింగ్ తావు లేకుండా ప్రతి ఒక్క సిబ్బంది విధులు నిర్వర్తించాలన్నారు. అనపర్త మండలంలో 9 ఉన్నత పాఠశాలలో ఉన్నాయని, వాటిలో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు8, ఒక గురుకుల పాఠశాలలు 1, మహాత్మ జ్యోతిరావు పూలేపాఠశాల1, ప్రైవేటు స్కూల్లో పదవ
తరగతి చదువుతున్న 831మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని అన్నారన్నారు. మొత్తం మండలంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో బాలికలు363
మంది బాలురు 468 మంది విద్యార్థులు హాజరవుతారని తెలియజేశారు. మండలంలోని అనపర్తి బాయ్స్, గర్ల్స్ హై స్కూల్ లలో, కుతుకులూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో గురుకుల పాఠశాల లక్ష్మీ నరసాపురం ఈ నాలుగు కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షలు ఉదయం 9:30
గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష ఉంటుందని విద్యార్థులు పరీక్షాకేంద్రాలకు ఒక గంట ముందుగానే చేరుకోవాలని సూచించారు. ఆలస్యమైతే పరీక్షా కేంద్రాలలోకి అనుమతించబడరని ఆయనతెలిపారు. పదో తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లుచేశామన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు, అలాగే మంచినీరు, శానిటేషన్ సౌకర్యాలతోపాటుగా విద్యుత్ కోతలు లేకుండా చర్యలు చేపట్టా మన్నారు. పకడ్బందీగా
పరీక్షలు నిర్వహించేందుకుగానూ కేంద్రాల్లోకి వచ్చే ప్రతిఒక్కరూ గుర్తింపు కార్డు ధరించి కేంద్రాలకు రావాలని ఎంఈఓ ఆదేశించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేసి ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్ మెంటల్అధికారులు,స్కాడ్లను నియమించిందన్నారు. పరీక్షా పత్రాలను ఇప్పటికేపోలీస్ స్టేషన్లలోని స్ట్రాంగ్ రూంలకు చేర్చి భద్రపర్చామన్నారు.ఎలాంటి అవాంఛనీయ ఘటనలు
జరుగకుండా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని మండలపోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్ ఆదేశాలు జారీ చేశామన్నారు. పరీక్షాకేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు 144సెక్షన్ అమలవుతుందని తెలియజేశారు. ఇప్పటికే పాఠశాల విద్యాశాఖ విద్యార్థుల కోసం హాల్ టిక్కెట్లను జారీ చేసింది. ఆన్లైన్లోనూ అందుబాటులో ఉంచింది. పరీక్షలు రోజూ ఉదయం. కేంద్రంలోకి చేరుకునేందుకు 5 నిమిషాల సడలింపు ఉంటుందని అన్నారు. ఇక విద్యార్థుల కోసం ఆయా రూట్లలో ఆర్టీసీ బస్సులను నడపనున్నారు. హాల్ టికెట్లు చూపిస్తే ఉచితంగా ప్రయాణానికి అనుమతిస్తారని తెలిపారు.
పరీక్ష సమయంలో నాలుగు పరీక్ష కేంద్రాల చూట్టు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష జరిగే
సమయంలో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పదవ తరగతి నిర్వహించే పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థుల ఆరోగ్య సమస్యల దృష్ట్యా ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసామన్నారు.
ఇక ఎండలు అధికంగా
ఉండటంతో పరీక్షా కేంద్రాల వద్ద ఏఎన్ఎం, ఆశా వర్కర్లతో పాటు



వైద్య కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుతామని తెలిపారు.

# 422 మంది విద్యార్థులు పది పరీక్షలకు సిద్ధం



**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,మార్చి 16:**
మండలంలోని జీలుగుమిల్లి జడ్పీ హైస్కూలు, బర్రింకలపాడు గిరిజన ఆశ్రమ పాఠశాలలో 10 వ తరగతి పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేయడం జరిగిందని ఎంఈఓ కే శ్రీనివాసరావు ఆదివారం తెలిపారు .జీలుగుమిల్లి మండలంలో 10 పాఠశాలలు, టీ నర్సాపురం మండలంలోని మర్రిగూడెం హై స్కూల్ విద్యార్థులు హాజరుకానున్నారు. జీలుగుమిల్లి పరీక్ష కేంద్రంలోని 190 మంది విద్యార్థులు, బర్రింకలపాడు గిరిజన ఆశ్రమ పాఠశాలలోనే 232 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు .పరీక్ష కేంద్రాలలోని త్రాగునీరు, విద్యుత్తు ఏర్పాట్లు చేయటం జరిగిందని ఎంఈఓ తెలిపారు.

# వాడపల్లి వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి మూడు లక్షలు విరాళం



**ఆత్రేయపురం పెన్ పవర్ మార్చి 16**
వాడపల్లి తిరుమల క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి అలివేలుమంగా పద్మావతి సమేతంగా కొలువై యున్న స్వయంభూ క్షేత్రానికి అత్యధిక సంఖ్యలో భక్తుల తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు . ఆదివారం స్వామివారి ఆలయంలో విశిష్ట సేవ కార్యక్రమాలు ఆలయ అర్చకులు ఎంతో ఘనంగా నిర్వహించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన మొత్తం స్వామి వారిని దర్శించుకుని క
తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. రాజమహేంద్రవరానికి చెందిన దుడ్డుపూడి శ్రీధర్ పద్మజ దంపతులు వారి కుటుంబ సభ్యులు నూతనంగా నిర్మిస్తున్న అన్నదాన భవన నిర్మాణానికి 3,00,000 రూపాయలు విరాళంగా సమర్పించినారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రోత్సవాలతో ఆశీర్వచనాలు అందించగా ఆలయ ఉప కమిషనర్ ఎన్.ఎస్ .చక్రధర్ రావు స్వామివారి చిత్రపడాన్ని బహుకరించారు.

# గోవుల రవాణా అక్రమమా? సక్రమమా?

**కుక్కునూరు,పెన్ పవర్,మార్చి 16 :** మండలంలోని వింజరం పంచాయతీలో గల గోదావరి నది దాటుకుంటూ అక్రమంగా తరలిస్తున్న గోవులను ఈ నెల13న సచివాలయ సిబ్బంది పట్టుకుని వింజరం పంచాయితీలోని గుండం బోరు బందేల దొడ్డి లో పెట్టిన విషయం తెలిసిందే.అదే రోజు సచివాలయ సిబ్బందిని అడగగా వాటికి ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో,పై అధికారులు ఆదేశాల మేరకు బందెల దొడ్డిలో పెట్టడం జరిగిందని తెలిపారు.అలా అనుకున్నప్పుడు అక్రమంగా తరలివస్తున్నట్టే లెక్క.

**అక్రమం అయితే చర్యలేవి?**

తరలిస్తున్న వ్యక్తులు పట్టుబడినప్పటికీ వారిపై ఎటువంటి కేసు నమోదు కానట్టు సమాచారం.రైతుల దగ్గర నుంచి కొనుక్కున్నా సరే తరలించుటకు పంచాయతీ అధికారుల యొక్క అనుమతి పత్రాలైన ఉండాలి. అంతకుమించి లోపలికి పరిశీలిస్తే మండల పశు వైద్యాధికారిచే ధృవీకరించబడిన పత్రం తప్పనిసరి ఉండాలి.కానీ పట్టుబడిన వ్యక్తి ఎటువంటి పత్రాలు లేకుండా గోవులను తరలించడం అక్రమం కాదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.
వాహనాల్లో తరలించకుండా అధిక సంఖ్యలో అక్రమంగా ఏదైనా నడుచుకుంటూ తీసుకువెళ్తే ఏమీ అక్రమం కాదా అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**సక్రమం అయితే ఆధారాలు ఏవి?**

సక్రమం అయితే ఆధారాలు ఎందుకు లేవు అని ప్రజల ప్రశ్న.రైతు దగ్గర నుంచి ఏ వ్యక్తి అయితే కొనుగోలు చేస్తారో ఆ రైతు పేరుతోటి అమ్మిన రైతు పేరుతో సహా పంచాయతీ ధ్రువీకరణ పత్రం ఉండాలి.ఎక్కడి నుంచి ఎక్కడి వరకు ఎలా తరలిస్తున్నాం అనేది పశు వైద్యాధికారి దగ్గర ధ్రువీకరించిన పత్రంలో జత చేసి ఉండాలి.మార్గ మధ్యలో వాటికి మేత,నీళ్ల ఏర్పాటు చేస్తున్నట్లు సంబంధిత వ్యక్తులు తీసుకువెళ్లే వివరాలు జతపరచాలి.ఇలా కొన్ని విషయాలను అధికారుల చే



ధృవీకరించబడిన అనుమతి రహదారి పత్రంలో పొందుపరిచి వాటి వెంట పట్టుకొని తీసుకువెళ్లాలి.

**స్టేట్ దాటి వస్తున్నట్టు సమాచారం.**

అక్రమంగా పట్టుబడినటువంటి గోవుల చెవులకు ఉన్నటువంటి ట్యాగ్ లను పరిశీలించగా,ఒడిశా రాష్ట్రం,మల్కాన్ గిరి జిల్లా, కలిమెల గ్రామం కి చెందిన గోవులుగా ట్యాగ్ లు తెలియపరుస్తున్నాయి. అయితే పట్టుబడిన గోవులను మాత్రం స్థానిక వింజరం సర్పంచ్ బడపటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వాటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా సమయానికి మేతవేస్తూ నీళు పెడుతూ ఎప్పటికప్పుడు వాటి ఆరోగ్య పరిస్థితి గమనిస్తూ పరిశీలిస్తున్నట్లు సమాచారం.

# జన సైనికులకు అండ గా నిలుస్తా.



**పార్టీ బలోపేతం కోసం కృషి.**

**జన సేన ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలా కృష్ణ.**

**మండపేట. పెన్ పవర్.మార్చి 16:**నియోజవర్గంలోని జన సైనికులు అందరికీ అండగా నిలుస్తానని మండపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వేగుళ్ల లీలా కృష్ణ పేర్కొన్నారు.కష్టకాలంలో తనకు అండగా ఉండి నియోజకవర్గ వ్యాప్తంగా జనసేన బలోపేతానికి కృషి చేసిన సాధారణ కార్యకర్తలను ఎప్పటికీ మర్చిపోనని పేర్కొన్నారు. వారందరికీ తన అండ ఉంటుందని స్పష్టం చేశారు. మండపేట మండలం
ఏడిదలో జనసేన జెండా స్థూపాన్ని ఆదివారం వేగుళ్ళ లీలాకృష్ణ ఆవిష్కరించారు.
మండపేట మండలం ఏడిద గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జనసేన జెండా స్థూపాన్ని మండపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వేగుళ్ళ లీలాకృష్ణ గ ఆవిష్కరించారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా తొలుత ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడిద గ్రామంలో జనసేనపార్టీ బలోపేతం కావడానికి కృషి చేస్తున్న గ్రామ కమిటీ సభ్యులు అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో అందరూ కలిసికట్టుగా సమిష్టి కృషితో పని చేసి, ఈ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్ళాలని కోరారు. కూటమి కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన ఎల్లప్పుడూ అందరికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడిద గ్రామ జన సేన అధ్యక్షులు రామిశెట్టి రాజా, జన సేన జిల్లా ప్రధాన కార్యదర్శి సరాకుల అబ్బులు, మండపేట మండల జన సేన అధ్యక్షులు కుంచె దుర్గాప్రసాద్ జనసేన, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందెం రాయుళ్ల అరెస్ట్..

**సీతానగరం, పెన్ పవర్, మార్చి:16:**కోడి పందాలు ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను సీతానగరం పోలీసులు అరెస్టు చేశారు. మండలంలోని వంగలపూడి గ్రామ శివారులోని కొంతమంది కోడిపందాలు ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్సై డి. రామ్ కూమార్ తన సిబ్బందితో కోడి పందాలు ఆడుతున్న స్థావరాల పై ఆకస్మిక దాడులు చేశారు. ఈ దాడుల్లో ఇద్దరు వ్యక్తులను పట్టుకోవడం జరిగిందని, పట్టుబడిన వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రెండు కోడిపుంజులను ఒక కోడి కత్తి , రూ.500 నగదు స్వాధీనం చేసుకున్నారు సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడులో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి




**ప్రత్తిపాడు, పెన్ పవర్, మార్చి 16 :** అమర జీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ప్రత్తిపాడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పిసిసి సభ్యులు ధరణాలకోట శ్రీను ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ తెలుగురాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు జీవితం అందరికీ ఆదర్శమని, ఆయన త్యాగం చిరస్మరణీయమన్నారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణకు జీవితాంతం కృషిచేశారన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయ సాధన కోసం అందరం పునరంకితమవుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు నేతి వెంకటేశ్వర రావు , కందిమళ్ల స్యామేలు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి



**గోకవరం పెన్ పవర్ మార్చి 16 :** ఆంధ్ర రాష్ట్ర అవతరణకు 53 రోజులు ఆమరణ దీక్ష చేసి అశువులుబాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణకు పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణ త్యాగాన్ని వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల సత్తిబాబు ముప్పిడి నాగేశ్వరరావు బత్తుల నానాజీ బత్తుల సూరిబాబు ముమ్మిడివరపు నారాయణరావు అత్తిలి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖకు ఎంపికైన అవినాష్ కు అభినందనలు.



**ఆలమూరు, పెన్ పవర్, మార్చి 16:**పశుసంవర్ధక శాఖలో పనిచేస్తూ అకాల మరణం పొందిన పి రామ జనార్దన్ కుమారుడు పీకే అవినాష్ పోలీస్ శాఖలో ఎంపిక కావడం పట్ల ఏపీ వెటర్నరీ నాన్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు డా.ఈదల శ్రీనివాస్ చౌదరి హర్షం వ్యక్తం చేసి అవినాష్ ను అభినందించారు. చింతూరు మండలం మర్రిగుడెంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ గా పని చేస్తూ పి రామ్ జనార్ధనరావు 2023లో మృతి చెందిన తర్వాత ఆయన కుటుంబం తీవ్ర ఇబ్బందులలో ఉండటం గుర్తించి వెటర్నరీ ఉద్యోగులు అండగా నిలవాలని నిర్ణయించుకున్నామని శ్రీనివాస్ చౌదరి చెప్పారు. దీనిలో బాగంగా వివిధ శాఖల అధికారులతో చర్చించి పోలీస్ శాఖలో ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాజమహేంద్రవరం పోలీస్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా ఎంపికైన పీకే అవినాష్ ఆర్డర్ ను డాక్టర్ శ్రీనివాస్ చౌదరి చేతుల మీదుగా ఆదివారం తీసుకున్నారు. రాజమహేంద్రవరం పోలీస్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా ఈనెల 17న బాధ్యతలు స్వీకరించనున్నట్లు అవినాష్ తెలిపారు. తన తండ్రి మృతి అనంతరం తన కుటుంబానికి అండగా నిలిచిన శ్రీనివాస్ చౌదరి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు

**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 16:** పదవ తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభమవుతున్నాయని జగ్గంపేట ఎంఈఓ స్వామి తెలిపారు. జగ్గంపేట మండలంలో ఐదు సెంటర్లలో పదవ తరగతి పరీక్షలు జరుగుతాయన్నారు. ఈ పరీక్షలకు 1146 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. జగ్గంపేటలోని ప్రభుత్వ హైస్కూల్, చైతన్య స్కూల్, భాష్యం, ఎస్ ఎస్ వి, కాట్రావులపల్లి హైస్కూల్ లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు వివరించారు.

# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి




**జగ్గంపేట, పెన్ పవర్, మార్చి 16:** స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలు జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం, వాసవి క్లబ్, వనిత క్లబ్, వాసవి బీటెక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) జగ్గంపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు అత్తులూరి నాగబాబు హాజరై పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులుర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం కృషి చేసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాడిన మొట్టమొదటి వ్యక్తి ఆయనేనని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి డిస్ట్రిక్ట్ గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, కొత్త శ్రీరామకృష్ణ, దారా శ్రీనివాస్, మానేపల్లి వీర్రాజు గుప్తా, బొండాడ జగన్నాథం, బొండా వీర సత్య, వి నాగసత్య, కంచర్ల బాబు, మానేపల్లి రామానుజ, ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, వనిత క్లబ్, వాసవి బీటెక్ సభ్యులు పాల్గొన్నారు.

# కన్నీటి వీడ్కోలు. అనంత లక్ష్మి అంత్యక్రియలు.



**మండపేట. పెన్ పవర్. మార్చి 16:**మండపేట మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్ మాతృమూర్తి, రాష్ట్ర ఒలింపియడ్ చైర్మన్ చుండ్రు గోవిందరాజు సతీమణి చుండ్రు అనంతలక్ష్మి అంత్య క్రియలు మండపేట హిందూ రుద్ర భూమిలో సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. దాసిరెడ్డి వారి వీధి లోని నివాస గృహం వద్ద ఆమె మృతదేహాన్ని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గోవిందరాజు ను, ప్రకాష్ ను ఎమ్మెల్యే పరామర్శించారు. ఎంపీ ఎస్ విద్య సంస్థల అధినేత వల్లూరి చిన్నారావు, బిక్కిన బాలయ్య, జనసేనా పార్టీ నేత వేగుళ్ళ లీలా కృష్ణ, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ, టీడీపీ యువనేత సాయి కుమార్ బాబు, ప్రముఖ వైద్యులు డాక్టర్ బిక్కిన గోపాలకృష్ణ, బీజేపీ నాయకులు కోన సత్యనారాయణ తదితరులు అనంత లక్ష్మీ మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అంత్యక్రియల్లో ప్రకాష్ వెంట కూటమి శ్రేణులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నారాయణపురంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం





**ఏలూరు పెన్ పవర్ మార్చి 16 :** ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై బాధ్యతగా ఉండాలని, చెత్త నుండి సంపద సృష్టించేలా పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా నిర్వహించేలా చర్యలు చేపట్టినట్లు ద్వారకాతిరుమల మండలం ద్వారకాతిరుమల మండలం నారాయణపురం పంచాయతీ కార్యదర్శి పని రాజకుమారి తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల భాగస్వామ్యంతో పారిశుధ్య నిర్వహణను గాడిని పెట్టేందుకు చర్యలు చేపట్టిందని, దీనిలో భాగంగా ప్రతి నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందనన్నారు. ఈ కార్యక్రమం పర్యవేక్షణాధికారి దేవదానం పర్యవేక్షణలో గ్రామంలో పలు వార్డులతో పాటు, గుళ్లపాడు తదితర ప్రాంతాలలో స్వచ్ఛంద కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సారధి, పంచాయతీ కార్యదర్శి పని రాజకుమారి విద్యార్థిని విద్యార్థులతో పరిశుభ్రత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గ్రామ ప్రజలకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాళ్ళ నాగేశ్వరరావు, బీసీ నాయకులు మట్టా శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ సోమరాజు, కొఠారి హరీష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడే పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి. ఎంఈఓ



**టి నరసాపురం, పెన్ పవర్, మార్చి16:** పదోతరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు విద్యాశాఖాధికారి టి రామ్మూర్తి తెలిపారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి నుండి 31వ తేదీ వరకు నిర్వహించే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు టి నరసాపురం,బొర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు ,అప్పలరాజు గూడెం గురుకుల పాఠశాల లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో మొత్తం 470 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. పరీక్ష సమయం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని,పరీక్షా కేంద్రాల వద్ద అన్ని వసతులు ఏర్పాటు చేశామని విద్యుత్, బల్లలు, త్రాగునీరు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

# గోపాలపురంలో డయేరియా కలకలం

- ఆసుపత్రిని సందర్శించిన జిల్లా వైద్య అధికారులు



**గోపాలపురం, పెన్ పవర్, మార్చి 16.** నియోజకవర్గంలో కేంద్రమైన గోపాలపురంలో గత మూడు రోజులుగా డయేరియా కలకలం ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తుంది. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సుమారు 25 మంది డయేరియా వ్యాధిని పడి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న తూర్పుగోదావరి జిల్లా డిఎంహెచ్ ఓ వెంకటేశ్వరరావు, డిప్యూటీ డి ఎం డి హెచ్ ఓ సంధ్య లు ఆదివారం ఆసుపత్రిని సందర్శించారు. రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఇరువురు వేరువేరుగా మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో మార్పులు కారణంగా కొంతమంది ప్రజలకు వాంతులు విరోచనాలు అవుతున్నాయన్నారు. ఈ మూడు రోజుల్లో 25 మంది ఆసుపత్రిలో చేరారని అందులో 19 మంది డిశ్చార్జి వెళ్లిపోయారు అన్నారు. ఇంకా ఆరుగురు ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారని వారి ఆరోగ్యం నిలకడగానే ఉంటుందని ఒక రెండు రోజుల్లో వారిని డిస్చార్జ్ చేయడం జరుగుతుందన్నారు. వాతావరణంలో మార్పులను బట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా కాచి చల్లార్చిన నీటిని త్రాగాలన్నారు. అలాగే నిల్వ ఉన్న ఆహార పదార్థాలను, ముఖ్యంగా మాంసాహారాన్ని భుజించొద్దన్నారు. ఆహార నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎవరికైనా ఏ రకమైన ఆరోగ్య సమస్యలు తలెత్తితే స్థానికంగా ఉండే ఏఎన్ఎం దృష్టికి సమస్యను తీసుకువెళ్లాలన్నారు. వారు ప్రథమ చికిత్స అందించి పరిస్థితిని బట్టి గోపాలపురం, అన్నదేవరపేట ఆసుపత్రులకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ప్రతి ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉంటారన్నారు రోగులకు సకాలంలో వైద్యం అందిస్తారని ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు. గోపాలపురంలో12 కేసులు, వేళ్ళ చింతలగూడెం 3, పెద్దాపురం 2, వెంకటాయపాలెం 3, చిట్యాల 2, గుడ్డిగూడెం 2, కొవ్వూరు పాడు 1, తాళ్లపూడి మండలం తిరుగుడు మెట్ట 2 కేసులు నమోదయ్యే అన్నారు. ప్రస్తుతం పరిస్థితి అంతా బాగానే ఉందని వైద్యాధికారులు తెలిపారు.

## భీమడోలు గ్రామాన్ని స్వచ్ఛతకు మారుపేరుగా నిలపాలి





**ఏలూరు పెన్ పవర్ మార్చి 16 :** భీమడోలు గ్రామాన్ని స్వచ్ఛతకు మారుపేరుగా నిలపాలని భీమడోలు పంచాయతీ కార్యదర్శి కేవిఎల్ తనూజ పిలుపునిచ్చారు. భీమడోలు మండలం భీమడోలు గ్రామంలో శనివారం పలు ప్రాంతాలలో స్వచ్ఛ్ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులకు, ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించడం కల్పించారు. ఒక్కసారి వాడిపడేసిన ప్లాస్టిక్ సంచులకు బదులు, జ్యూట్ మిల్, వస్త్ర, పేపర్ బ్యాగులు, వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, సచివాలయాల కార్యదర్శులు రఘు, మనోహర్, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.



## రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం





### 400 మందికి వైద్య సేవలు

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ,మార్చి 16:** రామ కృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్య శాల అధ్వర్యంలో ఆదివారం రంపచోడవరం శివారులోని సిరిగిందలపాడు లో గల గిరిజన సంచార వైద్యశాలలో ప్రత్యేక వైద్య శిభిరం నిర్వహించినట్లు రామ కృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ తెలిపారు. ఈ వైద్య శిభిరం ను రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనంద జీ మహారాజ్, రామకృష్ణ మిషన్, మేనేజర్ స్వామీజీ రఘువీరనంద మహారాజ్ సందర్శించి మెడికల్ క్యాంపు సేవలను పర్యవేక్షించారు. ఈ వైద్య శిబిరంలో వైద్యనిపుణులు డాక్టర్ జి.వి.రామారావు, డాక్టర్ కస్తూరి సుబ్రమణ్యం, డాక్టర్ శ్రీకృష్ణ పాతూరి, డాక్టర్ వి.సుబ్బారావు, డాక్టర్ రాయుడు శ్రీనివాస్, డాక్టర్ ఎస్. సంపత్ కుమార్ జి.యస్. ఎల్.డాక్టర్స్ పాల్గొని సుమారు 400మందికి వైద్య సేవలు అందించారు. అవసరం అయిన వారికి 118మందికి రక్తపరీక్షలు, 12మందికి థైరాయిడ్ పరీక్షలు 04 గురికిఇ.సి.జి,10మందికి ఎక్స్ రే లు , 05గురికి ఫిజియథెరపీ లు చేసినట్లు స్వామీజి తెలిపారు. వేమాగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి వారిచే కంటి వైద్య శిబిరం నిర్వహించి 78మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరము అయిన వారికి 32మందికి కళ్లజోళ్లు, నలుగురుని కంటి ఆపరేషన్లు నిమిత్తం వెమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి కి తరలించారు.రామ కృష్ణ మిషన్ అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని స్వామీజీ కోరారు . వైద్య శిబిరానికి హాజరైన రోగులకు, సహాయకులు కు అన్నదానం నిర్వహించినట్లు స్వామీజీ తెలిపారు.ఈ వైద్య శిబిరంలో క్యాంప్ కో – ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, వాలంటీర్స్ ఎల్. జి.బి.భగిరథ రాజు,చంద్రరావు,మంగి రెడ్డి, చంద్ర శేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.



## పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు - ఎంపీ సానా సతీష్ బాబు



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 16 :**నేటి నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న పదవతరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు శుభాకాంక్షలు తెలియజేసారు. పిల్లలు, వారి తల్లితండ్రులకు విలువైన సూచనలు అందజేశారు, సమయానికి ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకొని వత్తిడికి గురికాకుండా ప్రణాళిక బద్దంగా, ప్రశాంతంగా విజయవంతంగా పరిక్షలు రాయాలని తద్వారా పాఠశాలకు,ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు.

## వైద్య ఖర్చులకు స్వచ్ఛంద సేవా సంస్థలు ఆర్థిక సాయం



**తాళ్ళపూడి, పెన్ పవర్, మార్చి 16:**ఇటీవల జరిగిన రోడ్ ప్రమాదంలో రాజమండ్రి డెల్టా హాస్పిటల్ లో వెంటిలేటర్ పై వైద్యం పొందుతున్న చిడిపి గ్రామస్థుడు షేక్ పీర్ సాహెబ్ కు మెడిసిన్, వైద్య ఖర్చులకు మానవత సేవా సంస్థ, ఐవైఎం సంస్థలు సంయుక్తంగా 36 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడమైనదని మానవత అధ్యక్షుడు అంకెం సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మానవత సంస్థ తరపున 6 వేలు, కవల శ్రీనివాస్ 5 వేలు, అంకెం సురేష్ 500, గంధం మునేశ్వరరావు 500, ప్రత్తిపాటి అబేద్నెగో 500, తాళ్లపూడి ఐవైఎం సంస్థ 16 వేలు, ఏఎస్ఓ జోడాల వెంకటేశ్వరరావు సేకరించిన 7,500 కలిపి మొత్తంగా 36 వేల రూపాయలను పేషెంట్ కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు. కుల మతాలకు అతీతంగా సంస్థ తరపున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పీర్ సాహెబ్ త్వరగా కోలుకుని ఇంటికి తిరిగి రావాలని ఆశించారు. పేషెంట్ కు రోజుకు లక్ష రూపాయల వరకు ఖర్చవుతుందని మానవతావాదులు ముందుకొచ్చి ఆదుకోవాలని పిలుపునిచ్చారు. మనకు తెలియని వారు కష్టాల్లో ఉన్నప్పుడు వారిని ఆదుకోవడమే మానవత్వం అని హితవు పలికారు. పీర్ సాహెబ్ ఆరోగ్యం కోసం సాయం అందించుటకు మాతో చేయి కలిపిన ప్రతి ఒక్కరికీ మానవత అధ్యక్షుడు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవత సేవా సంస్థ సభ్యులు, ఐవైఎం సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## విద్య ప్రపంచాన్ని మార్చే ఆయుధం - బంజారా భజరంగీ భేరి





**టీ నర్సాపురం,పెన్ పవర్, మార్చి 16:** బంజారా బజరంగీ భేరి రేచర్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ ను అందజేశారు.
ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు భూక్యా శివ నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు విద్య ద్వారా మాత్రమే పేదరికాన్ని పోగొట్టుకుని ఉన్నతమైన స్థాయిలకు చేరుకుని గొప్ప జీవితాలను అనుభవిస్తారని అన్నారు. ప్రపంచాన్ని మార్చే విద్య చదువు మాత్రమే అని అన్నారు. బంజారా భజరంగీ భేరి సంఘం తరపున 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు చేతక్ మెరిట్ స్కాలర్ షిప్ ను ఇవ్వడం జరుగుతున్నదని అన్నారు.. ఈ కార్యక్రమంలో మూడు నాగేంద్రబాబు, హళావత్ జగదీశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములుప్రాణత్యాగం కారణంగానే ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం





● మంత్రి వాసంశెట్టి సుభాష్

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 16 :**పొట్టి శ్రీరాములు 58 రోజులు దీక్ష, ప్రాణత్యాగం కారణంగానే ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీ, బాయిలర్స్, ఇన్సూరెన్స్, మెడికల్ సర్వీస్ శాఖల మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.

ఆదివారం స్వతంత్ర సమరయోధుడు, ఆంధ్ర ప్రదేశ్ అవతరణ మూలపురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కాకినాడ సీబీఎం కూడలిలోని పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహానికి రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీస్ శాఖల మంత్రి వాసంశెట్టి సుభాష్, ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్. భావన, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల బాబు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి ఎం.లల్లి ఇతర అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం కారణంగానే ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయిందన్నారు. ఆయన కృషి కారణంగానే నేడు తెలుగు మాట్లాడే మనమంతా స్వేచ్ఛగా, సగర్వంగా జీవిస్తున్నామని ఆయన తెలిపారు. పొట్టి శ్రీరాములు లోని పట్టుదల, ధైర్య సాహసాలు, దేశ స్వాతంత్ర్యం లో ఆయన చేసిన కృషి నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.

ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్ భావన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణలో పొట్టి శ్రీరాములు కీలక పాత్ర పోషించారన్నారు. భారతదేశానికి, ఆంధ్ర రాష్ట్రానికి పొట్టి శ్రీరాములు అందించిన సేవలను, ఆయన జీవిత విధానాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ఆయన చూపించిన బాటలో పయనించాలని ఆమె తెలిపారు. కుడా చైర్మన్ తుమ్మల బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అవతరణ మూలపురుషుడైన అమరజీవి పొట్టి శ్రీరాముల త్యాగనిరతిని భావితరాలకు విశదపరిచేలా ఆయన జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ సిబ్బంది, వివిధ ప్రజాసంఘాల నాయకులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడలో పిఎంజె జ్యువెల్స్ నూతన స్టోర్ ప్రారంభం.



**కాకినాడ.పెన్ పవర్ మార్చి16 :**
ప్రముఖ బంగారు వజ్రాభరణాల విక్రయ సంస్థ పిఎంజె నూతన షోరూం కాకినాడలో ప్రారంభమైంది. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు), ఆంధ్రా బిజినెస్ హెడ్ హైదర్ అలీ, క్లస్టర్ మేనేజర్ షేక్ గాలిబ్ షరీఫ్, స్టోర్ హెడ్ పెద్దోజు శేషగిరి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ పిఎంజె జ్యువెల్స్ కాకినాడలో విస్తరించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కొత్త స్టోర్ కాకినాడతో పాటు చుట్టుపక్కల ప్రజలకు ఆభరణాల అవసరాలకు అనుగుణంగా ఉంటుందన్నారు. క్లస్టర్ మేనేజర్ శ్రీ షేక్ గాలి షరీఫ్, స్టోర్ హెడ్ శేషగిరి పిఎంజె జ్యువెల్స్ ప్రసిద్ధి చెందిన వ్యక్తిగత ఎ%శీ%పికలకు అనువైన ఆభరణాలు లభిస్తాయని అన్నారు. కార్యక్రమంలో షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల గుండెచప్పుడు అమరజీవి పొట్టి శ్రీరాములు

డాక్టర్ చప్పిడి



**కాకినాడ.పెన్ పవర్ మార్చి 16 :**తెలుగు ప్రజల గుండెచప్పుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని ప్రతి తెలుగువారి గుండెల్లో ఆయన ఎల్లప్పుడూ ఉంటారని పాయకరావుపేట నియోజకవర్గ అబ్జర్వర్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు స్థానిక ఫెలోషిప్ సెంటర్లో గల పొట్టి శ్రీరాములు గారి కౌన్సిల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ చప్పిడితోపాటు డైరెక్టర్ పెంకె వెంకటేష్ పెంకె జగదీష్, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ జయ కృష్ణ తో కలిసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణకు 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన మహనీయుడు మన పొట్టి శ్రీరాములు అని ఆయన స్థానం తెలుగు ప్రజల గుండెల్లో ఎప్పుడూ ఉంటుందని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయన చరిత్రను పిల్లలు ప్రతి ఒక్కరు చదివి తెలుసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు కార్యక్రమంలో మాధవపట్నం ఉపసర్పంచ్ పిల్లి శ్రీనివాస్ బీసీ వెల్ఫేర్ ఆఫీసు నుండి ప్రసాద్ మరియు నోడల్ ఆఫీసర్ లల్లి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు

**గోపాలపురం, పెన్ పవర్, మార్చి 16.** పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం నుండి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలకు సంబంధించి గోపాలపురం మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 350 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. అలాగే రాంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 176 మంది, దొండపూడి సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో 150 మంది, వేళ్ళ చింతల గూడెం లోని సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 280 మంది విద్యార్థులు పరీక్షలకి హాజరైన ఉన్నారు. ఈ పరీక్షలను పురస్కరించుకుని అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే దేవరపల్లి మండలంలో ఐదు పరీక్ష కేంద్రాల్లో 1132 మంది విద్యార్థులు 10వ తరగతి వార్షిక పరీక్షలు వ్రాయ నున్నారని మండల విద్యాశాఖ అధికారులు తిరుమల దాసు, అప్పారావులు తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 208 మంది, శ్రీ చైతన్య లో 207, భాష్యం పాఠశాలలో 202, చెన్నై గూడెం పాఠశాలలో 220, యర్నగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 286 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు వారు తెలిపారు.

# పందిరి ఎక్కుతున్న వైట్ బర్లీ పొగాకు





**గోపాలపురం, పెన్ పవర్, మార్చి 16.** వర్షాకాలం పంటగా పిలవబడి వైట్ బర్లీపొగాకు పక్వానికి రావడంతో రైతులు ఆ తోట లను నరికి పందిరికి వేలాడదీస్తున్నారు. మెట్ట ప్రాంతంలో రైతాంగం మూడు రకాల పొగాకు పంటలను సాంప్రదాయ బద్ధంగా సాగు చేస్తున్నారు. ఒకటి అంతర్జాతీయ వాణిజ్య పంట అయిన వర్జీనియా పొగాకు, రెండు నాటు పొగాకు మూడు వర్షాకాలం పొగాకుగా పిలవబడే వైట్ బర్లి ఈ మూడింటిని రైతులు ఏళ్ల తరబడి సాగు చేస్తున్నారు. ఈ మూడిటిలో అత్యంత ఖరీదైన పంట వర్జీనియా పొగాకు ఆ పంట పండించాలంటే అంతకు తగ్గ పెట్టుబడి పెట్టి సామర్థ్యం ఉన్న రైతులు మాత్రమే ఆసక్తి కనబరుస్తారు. నాటు పొగాకు సాంప్రదాయ బద్ధమైన ఈ ప్రాంతపు పంట. ఇక వర్షాకాలం పొగాకు మెట్ట ప్రాంతంలోని నీరు అందుబాటులో లేని పెట్టుబడి పెట్టలేని రైతాంగం సాగు చేస్తూ ఉంటారు. ముఖ్యంగా మండలంలోని బీమోలు, కరగపాడు, బుచ్చయ్య పాలెం, పోలవరం మండలంలోని ఎల్ ఎన్ డి పేట తదితర గ్రామాల్లో కొందరు రైతులు ఈ పంటను సాగు చేస్తూ ఉంటారు. వర్షాకాలంలో నాట్లు వేస్తారు. అవి పెరిగి పెద్దవి అయ్యి ఫిబ్రవరి, మార్చి నెలలో పంట చేతికి వస్తుంది. కొందరు రైతులు వర్జీనియా పొగాకు పంట మాదిరిగా వారానికి ఒకసారి పక్వానికి వచ్చిన రెండు మూడు ఆకులను రెల్చి కర్రలకు కట్టి పందిళ్ళలో వేలాడదీస్తారు. అవి పూర్తిగా ఎండిన తరువాత బేళ్ళు త్రొక్కి అమ్మకానికి మార్కెట్ కి తరలిస్తారు. మరికొందరైతే మొత్తం ఆకులు పక్వానికి వచ్చిన తర్వాత నాటు పొగాకు పందిళ్ళ మాదిరిగా వేసి చెట్లను మొదలకు నరికి వాటిని పందిళ్లకు వేలాడదీస్తారు. మొత్తం ఎండిన తర్వాత ఆకులను రెల్చిబేళ్ళు త్రొక్కి మార్కెట్ కి తరలిస్తారు. ఈ పొగాకు కొనుగోలు ఎల్ ఎన్ డి పేటలో జరుగుతుంది. పొగాకు కొనుగోలు చేసే వ్యాపారులు ముందుగానే ధర నిర్ణయిస్తారు. ఆధరకు తాము పండించిన పొగాకు నంత విక్రయించవలసి ఉంది. గుంటూరు తదితర ప్రాంతాల నుండి వ్యాపారులు పొగాకు కొనుగోలు చేయడానికి వస్తారని రైతులు చెబుతున్నారు. ధర వ్యాపారుల చేతిలో ఉంటుందని రైతులకు ఇష్టం ఉన్నా లేకపోయినా వ్యాపారులు చెప్పిన ధరకే విక్రయించాలని అంటున్నారు. తమకు వర్జీనియా పొగాకు పండించే ఆర్థిక స్తోమత లేక ఒకవేళ ఉన్న తగిని నీరు లేక పోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో వర్షాకాలం పొగాకును పండిస్తున్నామన్నారు. తమ అదృష్టం బాగుంది ధర ఉంటే కష్టానికి ఫలితం లభిస్తుందని దురదృష్టం వెంటాడితే పెట్టుబడి సైతం రాక అప్పుల పాలు అయ్యే పరిస్థితి నెలకొంటుందని రైతులు చెబుతున్నారు. అయితే ప్రభుత్వం ఆధీనంలో ఈ కొనుగోలు జరిగితే తమకు కొంత మేలు చేకూరే అవకాశం ఉందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం స్పందించి ఇటువంటి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.



## కిర్లంపూడిలో ఘనంగా పూల గరగ సంబరం.





**కిర్లంపూడి,పెన్ పవర్,మార్చి 16:** మండల కేంద్రమైన కిర్లంపూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా ఆదివారం పూలగరగను తీశారు. ముద్రగడ కుటుంబీకులకు ఇంటి ఆడపడుచుగా, విలవేల్పుగా ప్రసిద్ధిగాంచిన నూకాలమ్మ అమ్మవారి పూలగరగను ముందుగా ఊరేగింపుగా ముద్రగడ ఇంటికి చేరుకొని పూల గరగతో గరగ నృత్యం నిర్వహించారు. పూల గరగల నృత్యాన్ని మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబుతో పాటు వారి కుటుంబ సభ్యులు ఆధ్యాంతం తిలకించారు. కిర్లంపూడి లో ఉన్న ముద్రగడ కుటుంబీకులు అందరూ ముద్రగడ ఇంటికి తరలి వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ ఆచారం ప్రకారం గరగలకు పాన్పు వేసి మొక్కు తీర్చుకున్నారు. అనంతరం పూల గరగలతో ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గ్రామ పురవీధుల్లో గరగల నృత్యం చేస్తూ పూల గరగను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అమ్మ వారి భక్తులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత పై చైతన్య అవసరం





**-జిల్లా పంచాయతీ అధికారి కే అనురాధ**

**ఏలూరు పెన్ పవర్ మార్చి 16 :** గ్రామాల్లో పరిసరాలు పరిశుభ్రత పై ప్రజల్లో చైతన్యం అవసరమని జిల్లా పంచాయతీ అధికారి కే అనురాధ పిలుపునిచ్చారు పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామంలో శనివారం స్వర్ణాంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించి, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడడం వల్ల జరిగే నష్టాలను వివరించాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజలు కూడా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి సహకరించాలని కోరారు. పాలిదిన్ పై నిషేధాన్ని కచ్చితంగా పాటించాలని వ్యాపారస్తులకు సూచించారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడానికి సమిష్టి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి కే అనురాధ,ఏలూరు డివిజన్ పంచాయితీ అధికారి, కె.పి. చెంద్రశేఖర్, దుగ్గిరాల గ్రామ సర్పంచ్ గుంజా క్రిస్తు మణి, ఉపసర్పంచ్ చింతమనేని శివగోపాల్, మహమ్మద్ షరీఫ్, ఈ ఓ పి ఆర్ డి, దుగ్గిరాల పంచాయతీ కార్యదర్శి సాయి కృష్ణ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు.

-పొట్టి శ్రీరాములు 124 వ జయంతి వేడుకల్లో ఎస్ఎస్ రామ్ కుమార్



**కిర్లంపూడి,పెన్ పవర్, మార్చి 16:** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని,అటువంటి మహనీయుడిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని సీనియర్ రాజకీయ నాయకులు, కిర్లంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎస్ఎస్ రామ్ కుమార్ అన్నారు. పొట్టి శ్రీరాములు 124 వ జయంతి వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రమైన కిర్లంపూడి శ్రీ కొక్కొండ రామ శేషగిరిరావు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాడిన మొట్ట మొదటి వ్యక్తి ఆయనే అన్నారు. ఈ కార్యక్రమంలో ది కిర్లంపూడి ప్రెస్ క్లబ్ సభ్యులతోపాటు కాళ్ళ పోలరావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి పదవ తరగతి పరీక్షలు.

- ఏడు పరీక్షా కేంద్రాల్లో 1115 మంది పరీక్షలు రాయనున్న విద్యార్థులు.



**కిర్లంపూడి, పెన్ పవర్ మార్చి 16:** నేటి నుండి రాష్ట్రవ్యాప్తంగా నేటి నుండి 10 వ తరగతి పరీక్షలు మొదలు కానున్నాయి. కిర్లంపూడి మండలంలో 7 పరీక్షా కేంద్రాల్లో సుమారు 1115 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు,టి జోసెఫ్, మక్కా చిన్నారావులు ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి పరీక్షలు నిర్వాహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. మండలంలో ఏడు పరీక్ష కేంద్రాల్లో 1115 మంది విద్యార్థులు హాజరు కానున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. మండల కేంద్రమైన కిర్లంపూడి శ్రీకొక్కొండ రామశేషగిరిరావు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు పరీక్షా కేంద్రాలు కేటాయించగా వాటిలో ఎ,సెంటర్లో 120 మంది, బి, సెంటర్లో 140 మంది, జగపతినగరం ప్రగతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో 110 మంది, గెద్దనాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 100 మంది, బూరుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 285 మంది, తామరాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 260 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నారని వారు తెలిపారు. పదవ తరగతి పరీక్షలు నిర్వహణకు పటిష్టమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 17 నుండి ఏప్రిల్ 1 వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలు ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షలు రాసే విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని వారు ఈ సందర్భంగా విద్యార్థులను కోరారు.

## నేటి నుండి జరుగుతున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు గంట ముందే పరీక్షా కేంద్రాలకు విధిగా హాజరు కావాలి: మండల విద్యాశాఖ అధికారి బి అబ్బాయి.

- ఏలేశ్వరం మండలం, పట్టణ పరిధిలో నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం.



**ఏలేశ్వరం, పెన్ పవర్, మార్చ్ 16:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా రేపటి నుండి 17 నుండి 31వ తేదీ వరకూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో, ఏలేశ్వరం మండల వ్యాప్తంగా 933 మంది విద్యార్థిని విద్యార్థులు 5 పరీక్షా కేంద్రాలలో పరీక్షలకు హాజరుకానున్నారని మండల విద్యాశాఖ అధికారి బి అబ్బాయి తెలిపారు. ఏలేశ్వరం మండలంలో 933 విద్యార్థులు 5 సెంటర్లలో పరీక్షలకు హాజరవుతారని ఎం ఈ ఓ అబ్బాయి ఒక ప్రకటన పేర్కొన్నారు.జడ్.పి.హెచ్.ఎస్ లింగంపర్తి స్కూల్లో 279 మంది,జడ్పి గర్ల్స్ హైస్కూల్ నందు 120మంది , గవర్నమెంట్ హై స్కూల్ నందు 157మంది,భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు 257 మంది.శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు 120 మంది విద్యార్థులు విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వనున్నారని ఎంఈఓ అబ్బాయి తెలిపారు

ఉదయం 9:30 నుండి 12:45 నిమిషాల వరకు ఈ పరీక్షలు జరుగుతాయని, విద్యార్థిని విద్యార్థులు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు గంటముందే హాజరవ్వాలని ఎం ఈ ఓ ఆ ప్రకటనలో అబ్బాయి తెలిపారు.

# ఆగని రేషన్ బియ్యం అక్రమ రవాణా






**రాజవొమ్మంగి పెన్ పవర్ మార్చ్16:** రాజవొమ్మంగి మండలం లోని రేషన్ ఇచ్చినప్పుడల్లా రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుంది రెవెన్యూ అధికారులు అక్రమ రేషన్ బియ్యం తరలింపు అరికట్టాలనుకున్న సాధ్యం కావడం లేదు కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయించినప్పటికీ అక్రమ రేషన్ బియ్యం తరలింపు మరింతగా పెరుగుతూ వస్తున్నాయి గత నెలలో ఒకేరోజు రెండు చోట్ల రేషన్ బియ్యం రెవెన్యూ అధికారులు పట్టుకొని కేసు నమోదు చేసిన ఉపయోగం లేకపోతుంది తర్వాత నెలకి రేషన్ బియ్యం తరలింపుకు సిద్ధంగా ఉంచుతున్నారు అరికట్టే విధంగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకున్నప్పటికీ రేషన్ అక్రమ రవాణా ఆగటం లేదు గత నెలలో 540 కేజీలు రేషన్ బియ్యం అర్ధరాత్రి పట్టుకున్నారు మరో నెల అర్ధ రాత్రికి రేషన్ బియ్యం సిద్ధంగా ఉంటున్నాయి శనివారం రాత్రి1100 కేజీల అక్రమ రేషన్ బియ్యం పట్టుకున్నారు నెలనెలకు అక్రమ రేషన్ బియ్యం పైన రెవెన్యూ అధికారులు కేసులు నమోదు చేసిన అక్రమ రేషన్ బియ్యం పెరుగుతూ వస్తున్నాయి ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు అక్రమ రేషన్ బియ్యం పై దృష్టి పెట్టి అక్రమ రేషన్ బియ్యం తరలించాలంటే కఠినంగా శిక్షలు ఉండేలా చేయాలని కొందరు ప్రజలు కోరుతున్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు కు ఘన నివాళి

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ మార్చి 16 :**

ఆంధ్ర ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమర జీవి పొట్టి శ్రీరాములు వారికి తెలుగు ప్రజలు ఎప్పటికప్పుడు గుర్తుంచుకునే బాధ్యత మన అందరిపై ఉందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో ఆంధ్ర కేసరి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పొట్టి శ్రీరాములు వారి చిత్రపటానికి ప్రాజెక్ట్ అధికారి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న నెల్లూరు గ్రామంలో జన్మించారని అదేవిధంగా 1952 డిసెంబర్ 15వ తేదీన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం నిరాహార దీక్ష చేసి అమరులైనారని ఆయన అన్నారు. పొట్టి శ్రీరాములుకి అమరజీవి, ఆంధ్ర జాతిపిత బిరుదు కలదని ఆయన అన్నారు. భారతదేశానికి స్వతంత్రం కోసం క్విట్ ఇండియా ఉద్యమంలో ఉప్పు సత్యాగ్రహం మొదలగు స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు అని ఆయన అన్నారు. అదేవిధంగా జాతిపిత మహాత్మా గాంధీకి పొట్టి శ్రీరాములు ప్రియ మిత్రుడు అని ఆయన అన్నారు. తెలుగువారిపై తమిళ్యుల నిరంకుశ వైఖరిని వ్యతిరేకిస్తూ తెలుగు ప్రజలకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని బులుసు సాంబమూర్తి ఇంటి వద్ద నిరాహార దీక్ష 58 రోజులపాటు చేయడం జరిగిందని అదేవిధంగా 1952 డిసెంబర్ 15వ తేదీన మరణించారని మరణంతో ప్రత్యేక ఆంధ్ర



రాష్ట్రం ఏర్పడిందని ఆయన అన్నారు. అనంతరం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా వివిధ కార్యాలయాలకు సంబంధించిన అధికారులు సిబ్బంది పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మండయ్య, పిహెచ్ఓ కె.చిట్టిబాబు. డిఈ చైతన్య, గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ విభాగం కార్యాలయ సూపర్డెంట్ రాజారెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు పి వెంకటేశ్వరరావు, బి. రాజు, పి.భీమిరెడ్డి, పి.లక్ష్మిరెడ్డి, శివ, శ్రీకాంత్, బి. మార్గదర్శి,గణేశ్వరరావు, చదల సోమిరెడ్డి, కత్తుల సోమిరెడ్డి, సబ్ స్టెంట్లు అప్పలస్వామి, నూకరాజు, నాగరాజు, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురైన విద్యార్థిని పరామర్శించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి...







**అనపర్తి,పెన్ పవర్,మార్చి 16:**అనపర్తి ఏరియా ఆసుపత్రిలో లక్ష్మీనరసాపురం గురుకుల పాఠశాలలో నిన్న పాము కాటుకు గురై అనపర్తి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 10వ తరగతి విద్యార్థి వై. నిస్సి ని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదివారం పరామర్శించారు. పాము కాటు గుగులైన పరిస్థితులను అడిగి తెలుసుకున్న ఆయన మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించారు. కేశవరంకు చెందిన మరో విద్యార్థిని పాము కాటు గురి కావడం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ చిన్నారిని కూడా పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన మాట్లాడుతూ పాము కాటు గురైన వారిని 48 గంటల పాటు గమనించాల్సిన అవసరం ఉందని ఇప్పటికే 24 గంటలు గడవడంతో సోమవారం జరిగే పదవ తరగతి పరీక్షకు నిస్సి హాజరు కావచ్చునని ఆసుపత్రి వైద్యులు అనుమతినిచ్చినట్లు రామకృష్ణారెడ్డి తెలిపారు. పాముకాటుకు గురైన బాధితులను

సకాలంలో ఆసుపత్రికి తీసుకువచ్చి వైద్యం చేయించిన ప్రిన్సిపాల్ ను , మెరుగైన వైద్యం అందించిన వైద్యులను ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి అభినందించారు.

వారి వెంట ఎంపీడీఓ, హాస్పిటల్ సూపరింటెండెంట్, వైద్యులు హెచ్ డి ఆర్ సభ్యులు, అనపర్తి టౌన్ ఎన్ డి ఏ నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఉన్నారు.

# గంగవరంలో రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి







**గంగవరం, పెన్ పవర్ ,మార్చి 16:**గంగవరం గ్రామ శివారులో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరు తీవ్ర గాయాల పాలయ్యారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జాతీయ రహదారి 216ఈ లోని గంగవరం అడ్డతీగల ప్రధాన రహదారిలో గల గంగవరం గ్రామ శివారులో ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వైరామవరం ఆస్పత్రిలో డేటా ఎంట్రీ ఆపరేటర్ గా పనిచేస్తున్న గొర్లె శేఖర్(30), వై.రామవరం మండలం బూరుగుపాలెం కు చెందిన కారం శ్రీనివాస్(25) అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడు శేఖర్ భార్య ,కుమారుడు తీవ్ర గాయాలు కావడంతో రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు గంగవరం ఎస్సై బి వెంకటేష్ సంఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) కార్యక్రమం



జిల్లా కలెక్టర్ షణ్మోహన్.

**కాకినాడ.పెన్ పవర్ మార్చి 16 :**ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో ఈ నెల 17 న కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ విధిగా ఉదయం 9:30 గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## స్వర్గీయ కాళ్ల దొంగబాబు విగ్రహా ఆవిష్కరణకు శంకుస్థాపన.



**కిర్లంపూడి,పెన్ పవర్, మార్చి 16:** కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామానికి చెందిన ప్రజాభిమాని స్వర్గీయ కాళ్ల దొంగబాబు విగ్రహా ఆవిష్కరణ ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమాన్ని మండల కేంద్రమైన కిర్లంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఆదివారం నిర్వహించారు. స్వర్గీయ కాళ్ల దొంగబాబు చిల్లంగి,కిర్లంపూడి, జగపతినగరం గ్రామాల్లోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు సుపరచితుడు కావడమే కాకుండా, ప్రజా అభిమానిగా అందరి హృదయాలను చూరగొన్నాడు.దొంగబాబు గత కొంతకాలం క్రితం అకస్మాత్తుగా మృతి చెందడంతో మూడు గ్రామాల ప్రజలు ద్రగ్భాంతికి గురి అయ్యారు.దొంగబాబు భౌతికంగా ప్రజల మధ్య లేకపోయినా, విగ్రహ రూపంలో నిలబెట్టాలనే ఉద్దేశంతో

దొంగబాబు కుటుంబ సభ్యులతోపాటు, దొంగబాబు అభిమానులు ఆయన విగ్రహ ఆవిష్కరణ కోసం ఎదురు చూస్తుండడంతో ఎట్టకేలకు ఆదివారం శంకుస్థాపన కార్యక్రమాన్ని దొంగబాబు కుమారుడు కాళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో జగపతినగరం గ్రామ సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబుతోపాటు మూడు గ్రామాల పెద్దలతోపాటు, దొంగబాబు అభిమానులు కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రి సూర్యకుమార్, మండల టిడిపి అధ్యక్షుడు చదరం చంటిబాబు,ఎంపిటిసి ఆళ్ల శ్రీ లక్ష్మి నానాజీ, బుద్ధ జగదీశ్వరరావు, మంగం శాంతి కుమారి, చదరం శ్రీనివాసరావు, పెనగంటి గోవిందు, దాడి సూరిబాబు, రాపేటి చిన్న,బొద్దేటి అప్పల నరసరావు, బొద్దేటి శ్రీను, శరకణం వీరబాబు, చిల్లంగి,సాదే యేసబ్బాయి,కట్టు నాని, జగపతినగరం, కిర్లంపూడి గ్రామానికి చెందిన దొంగబాబు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శనలో సత్తా చాటిన గుమ్మిలేరు.



**ఆలమూరు, పెన్ పవర్,మార్చి 16:**తూర్పుగోదావరి జిల్లా కాపవరంలో జరిగిన రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శనలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం గుమ్మిలేరు రైతు కోరా వీరభద్రరావు ఎడ్ల జతలు సత్తా చాటి బహుమతులను కైవసం చేసుకున్నాయి. కాపవరంలో జరిగిన రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పోటీలు సీనియర్స్ జూనియర్స్ విభాగాలలో పోటీలను నిర్వహించగా సీనియర్స్, జూనియర్స్ లో ప్రథమ స్థానాలు కైవసం చేసుకోగా సీనియర్స్ విభాగంలో తృతీయ స్థానం బహుమతులను కోరా వీరభద్రరావు గెలుచుకోవడం విశేషం. రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు పోటీలలో మరోసారి సత్తా చాటిన గుమ్మిలేరు రైతు కోరా వీరభద్రరావును పలువురు నాయకులు గ్రామస్తులు అభినందించారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని

- తప్పుపడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు రామ్మోహన్




**గాజువాక: పెన్ పవర్, మార్చి 16:**ఎస్ బి టి హొటల్లో టి ఎన్ టి యు సి ఆధ్వర్యంలో జరిగిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో విళ్ళా రామ్మోహన్ కుమార్ మాట్లాడుతూ వామపక్షాలవి ఉద్దేశపూర్వక ఉద్యమాలు చేస్తున్నారని పోరాటాల పేరుతో రాజకీయ లబ్ది పొందాలనుకోవడం విచారకరం అని,
రాజకీయాలు పక్కన పెట్టి సమిష్టిగా పోరాడాలని,
ఐక్య ఉద్యమ%శీ% ద్వారానే ఏదైనా పరిష్కారం అవుతుందని,
పనిచేసే కూటమి నాయకత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలి స్టీల్ ప్లాంటు ప్రైవేటుపరం దారి తీస్తున్న సమయంలో పల్లా శ్రీనివాసరావు అమరనిరాహార దీక్షకు పూనుకున్నారని, రాష్ట్ర టిడిపి అధ్యక్షుడిగా నియమించినప్పుడు స్టీల్ ప్లాంట్ సమస్య పరిష్కారం కాకపోతే రాజీనామా చేస్తానని కూడా చెప్పడం జరిగినది. అంత నిస్వార్ధంగా ఉక్కు కార్మికుల కొరకు ఉక్కు నిర్వాసితుల కొరకు అంకితభావంతో పనిచేస్తున్న పల్లా శ్రీనివాసరావుని ,సిఐటియు నాయకత్వం విమర్శించడం వారికి తగదు అన్నారు. గతంలో అధికారంలో ఉన్న వైసీపీ ఉక్కు కోసం ఏం చేసిందో చెప్పగలదా అని ప్రశ్నించారు .విశాఖ ఉక్కును కాపాడుకోవడమే లక్ష్యంగా ఎంపీ భరత్, ఎమ్మెల్యే పల్లా పనిచేస్తున్నారు ఈ విధంగా వామపక్ష యూనియన్ లో ప్రవర్తిస్తే ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీలో కూటమి ప్రభుత్వ యూనియన్లు వైదొలుకుతామని హెచ్చరించారు.

స్టీల్ టిఎన్ టి యుసి నాయకులు నమ్మి సింహాద్రి మాట్లాడుతూ వెంటిలేటర్ పై ఉన్న విశాఖ ఉక్కుకు ప్రాణం పోసింది ఎన్డీయే కూటమి అని అన్నారు. సిఐటియు వారు వైసిపి ప్రభుత్వం ఉన్ననాడు గంగవరం పోర్టు ఆదానికి అమ్ముతున్నప్పుడు ఏమి లాలూచిపడ్డారని ఆనాడు సిఐటియు వారు నిద్రపోతున్నారా అని విమర్శించారు వామపక్ష యూనియనలు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించినట్లయితే ఉక్కు ఉద్యోగులు సరైన గుణపాఠం చెప్తారని ఉన్నారు. విశాఖ పార్లమెంటరీ టిఎన్టియుసి అధికార ప్రతినిధి సభ అధ్యక్షత వహించిన సమావేశంలో రాష్ట్ర జిల్లా స్టీల్ ప్లాంట్ టి ఎన్ టి యుసి నాయకులు పంచదార ఉగ్రం నంబరు దేవుడు పల్ల పెంటారావు నమ్మి సింహాద్రి ఉమ్మడి నరేంద్ర కుమార్ బొబ్బ రవీంద్రబాబు వెంకటేశ్వరరావు ఎం లక్ష్మణ్ రావు సిహెచ్ కన్నారావు పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం

**సింహాచలం, పెన్ పవర్, మార్చి 16 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## రోగులకు సకాలంలో వైద్యం అందించండి-ఆర్డీవో రాణి సుస్మిత



**గోపాలపురం, పెన్ పవర్, మార్చి 16.**
గోపాలపురం ప్రభుత్వ ఆసుపత్రిలో డయేరియా వ్యాధి బారిన పడి వైద్యం పొందుతున్న రోగులను కొవ్వూరు ఆర్డీవో డాక్టర్ రాణి సుస్మిత పరామర్శించారు. ఆసుపత్రిలో రోగుల వద్దకు వెళ్లి వారి పరిస్థితిని సమీక్షించారు. వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారులతో మాట్లాడుతూ రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని సూచించారు. అలాగే డయేరియా తదితర వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వాతావరణంలో మార్పులు కారణంగా వచ్చే వ్యాధుల గురించి తెలిపి వాటి బారినుండి తమను తాము ఎలా కాపాడుకోవాలి, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించాలన్నారు. ఆర్డీవో వెంట తహసిల్దార్ ఆజయ్ బాబు, వైద్యులు ఉన్నారు.

## నేటి నుండి పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం..

**ఆలమూరు, పెన్ పవర్,మార్చి16:**నేటి నుండి జరగబోయే 10వ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి 1 బి. అప్పాజీ తెలిపారు. ఆయన ఆదివారం స్థానిక విలేకరులతో చరవాణిలో సంభాషించారు. ఆలమూరు మండలలోని మొత్తం మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆలమూరు శ్రీ బొబ్బా జయశ్రీ బాలిక ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయగా మొత్తం 210 మంది విద్యార్థులు పరీక్ష రాయనుండగా అందులో 133 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు చెందినవారు కాగా, 77 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలకు చెందినవారన్నారు. అలాగే ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్లో గల ప్రభుత్వం ఉన్నత పాఠశాల నందు పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయగా 216 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని, అందులో 147 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు చెందినవారని,69 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు చెందినవారన్నారు. అదేవిధంగా చెముడులంక శ్రీ తిర్నాతి సూర్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మరో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయగా మొత్తం 258 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు అందులో 211 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలకు చెందినవారు కాగా 47 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలకు చెందినవారన్నారు. మొత్తం మండల స్థాయిలో 684 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులకు పరీక్ష రాసే సమయంలో ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగు చర్యలు తీసుకున్నామన్నారు. అలాగే 35 మంది ఉపాధ్యాయులను పరీక్ష కేంద్రాలలో ఇన్విజిలేటర్లుగా నియమించినట్లు ఎంఈఓ తెలిపారు.

# గంజాయి నేరాలతో ఆస్తులు సంపాదిస్తే అటాచ్ చేస్తాం

- గంజాయి విక్రయాలు, అక్రమ రవాణ చేపట్టినా, వినియోగించినా నేరమే
- 2025సం.లో జిల్లాలో 24కేసులు నమోదు చేసి, 265.626 కిలోల గంజాయి సీజ్
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**క్రైమ్ బ్యూరో పెన్ పవర్ విజయనగరం, మార్చి 16** :గంజాయి వ్యాపారాలు సాగిస్తున్న గ్రూపుల లింకులు చేధించి, కఠిన చర్యలు చేపడుతున్న పోలీసుశాఖగంజాయి విక్రయాలు చేపట్టినా, అక్రమ రవాణకు పాల్పడినా, వినియోగించినా తీవ్రమైన నేరంగా పరిగణించి,చట్ట పరిధిలో కఠి న చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ వకు ల్ జిందల్, ఐపిఎస్ మార్చి16 న తెలిపారు.
జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ మాద క ద్రవ్యాల నియంత్రణలో భాగంగా జిల్లాపోలీసు శాఖ ఒకవైపు కఠినమైన చర్యలు చేపడుతూ, మరోవైపు విద్యార్థులు, యువత, ప్రజలను మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలను వివరించేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన యువతలో మార్పు తీసుకొని వచ్చి, వారిని తిరిగి సన్మార్గంలో నడపాలనే ఉద్దేశ్యంతో, మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప ప్రభావాలను యువతకు వివరించి, అవగాహన కల్పించి, చైతన్యం తీసుకొని వచ్చి,వారిని మా దక ద్రవ్యాల అలవాటుకు దూరం చేసి, తిరిగి సన్మార్గంలో నడిపించేందుకు "సంకల్పం" కార్యక్ర మాలను నిర్వహిస్తున్నామన్నారు.మరోవైపు గంజాయి విక్రయాలు, అక్రమ రవాణ, వినియో గాలకు పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. 2024సం.లో గంజాయి అక్ర మ రవాణకు పాల్పడుతున్న వారిపై 62 కేసులు నమోదు చేసి, 1656.990 కిలోల గంజాయి, 70 గ్రాముల నల్లమందు స్వాధీనం చేసుకొని, 218 మందిని అరెస్టు చేసామన్నారు. అదే విధంగా 2025సం.లో ఇప్పటి వరకు 24 కేసులు నమో దు చేసి, 265.626కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని, 65 మందిని అరెస్టు చేసామన్నారు. గంజాయి అక్రమ రవాణకు గ్రూపులుగా ఏర్పడి, వ్యాపారాలు సాగిస్తున్న 54మందిని గుర్తించి, గంజాయి కేసుల్లో నిందితులుగా చేర్చామన్నా రు. వారిలో 43మంది ఇతర రాష్ట్రాలకు చెంది నవారు ఉన్నారన్నారు. గంజాయి కేసుల్లో లిం కులను చేధిస్తున్నామని, అక్రమ రవాణకు బా ధ్యులైన ప్రధాన నిందితులను అరెస్టు చేస్తున్నా మన్నారు.గంజాయి వ్యాపారాలతో ఆస్తులు కూడబెట్టే వారిని గుర్తించి, వారి ఆస్తులను అటా చ్ చేస్తున్నామన్నారు. ఈ తరహా నేరాలకు తరుచూ పాల్పడే వారిపై హిస్టరీ షీట్లు తెరిచి, వారి కదలికలపై నిఘా ఏర్పాటు చేసామన్నారు. గంజాయి అక్రమ రవాణను నియంత్రించేందుకు జిల్లాలో ఐదు చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, నిరంతరం వాహన తనిఖీలు చేపట్టే విధంగా చర్యలు చేపట్టామన్నారు. అదే విధంగా ప్రతీ రోజూ పది ప్రాంతాల్లో డైనమిక్ వాహన తనిఖీ లు



చేపడుతున్నామన్నారు. అంతేకాకుండా, వారిపై పి.డి.యాక్టు ప్రయోగించడానికి కూడా వెనుకాడబోమని గంజాయి వ్యాపారాలకు పా ల్పడే వారిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చ రించారు.

# పోక్సో చట్టంపై అవగాహన కల్పించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి










**తల్లిదండ్రులు పిల్లలను మంచి విలువలతో పెంచాలి**
**జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్**

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 16:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు ఆలపాటి గిరిధర్, సీనియర్ సివిల్ జడ్జ్,కార్యదర్శి వెంకట శేషమ్మ, చింతపల్లి కోర్టు మెజిస్ట్రేట్ ఎం రోహిత్, జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ పర్యటించారు. సీలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు వారికి ఘన స్వాగతం పలికారు. దింసా నృత్యాలను, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు నిర్వహించారు. విద్యార్థులు చేసిన దింసా నృత్యాలను జడ్జ అభినందించారు. సంస్కృతి సంప్రదాయాలు గొప్పవి అని అన్నారు. పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ పిల్లలు అన్ని శాఖలకు సంబంధించిన సంక్షేమ పథకాలను గురించి తెలుసుకొని ఉండాలని, అలాగే పోక్సో చట్టం గురించి తెలిపారు. పిల్లలను తల్లిదండ్రులు మంచి విలువలతో పెంచాలని తెలిపారు. పోక్సో చట్టం వచ్చిన కేసులు చాలా కఠినంగా ఉంటాయని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ ప్రాంతాలలో పనిచేయుచున్న కమిటీలు గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు సమాచారం ఉండాలన్నారు. గంజాయి, డ్రగ్స్, హ్యూమన్ ట్రాకింగ్ లపై ఎంతో కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీస్ శాఖకు తెలియజేస్తున్నామన్నారు. గవర్నమెంట్ ఉద్యోగులు జీతం తీసుకుంటూ పని చేయకపోతే నేరుగా ఆధారాలతో జిల్లా న్యాయ సేవా సదన్ కార్యదర్శి విశాఖపట్నం దృష్టికి ఫిర్యాదు చేయవచ్చునన్నారు. అట్టి ప్రభుత్వ ఉద్యోగి నిజా నిర్ధారణ అయితే ఉద్యోగస్తులపై చర్యలు ఉంటాయన్నారు. పోక్సో చట్టం టోల్ ఫ్రీ నెంబర్ 1098కి ప్రతి ఒక్కరూ సమాచారం చేరవేయవచ్చును అన్నారు. జిల్లా న్యాయ సేవా సదన్ అధికార సంస్థ జడ్జి శేషమ్మ మాట్లాడుతూ డ్రగ్స్ మత్తు పానీయాలు అవకాశం లేకుండా అవగాహన కల్పించాలని యువతను అవగాహన కల్పించాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో అభివృద్ధి పథకాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వరప్రసాద్, ఏ టి డబ్ల్యూ ఓ విజయ నాగలక్ష్మి, తహసిల్దార్ టి.రామకృష్ణ, ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీదేవి, న్యాయవాదులు,మహిళా పోలీసులు, అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, పారా లీగల్ వాలంటరీలు పనసల చిట్టిబాబు, కవడం కృష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా స్వామివారి స్వర్ణ పుష్పార్చన







**సింహాచలం, పెన్ పవర్, మార్చి 16 :** శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి వారి దేవస్థానం సింహాచలంలో ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా శ్రీ స్వామివారికి 108 బంగారు సంపెంగలతో అత్యంత వైభవంగా స్వర్ణపుష్పార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వర్ణపుష్పార్చణ అత్యంత వైభవంగా, సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా స్వర్ణ పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవింద రాజు స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధిష్టింప జేసి వేద మంత్రాలు నాధ స్వర మంగళ వాయిద్యాల నడుమ శ్రీ స్వామి వారి స్వర్ణపుష్పార్చన, సేవ వైభవంగా నిర్వహించారు. ప్రత్యక్షంగా భక్తులు శ్రీ స్వామి వారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు

# ఎస్.ఎస్.సీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

**అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా**

**అనకాపల్లి, పెన్ పవర్, మార్చి 16** : ఎస్.ఎస్.సీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ – 2025, మార్చి 17 నుండి ప్రారంభమయ్యే పరీక్షల కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా చేశారు. ఎస్.ఎస్.సీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ –2025, మార్చి 17 నుండి ఏప్రిల్ 1 వరకు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు వ్రాత పరీక్షలు నిర్వహించబడనున్న నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అనకాపల్లి జిల్లాలో మొత్తం 107 పరీక్షా కేంద్రాల్లో 22,042 మంది విద్యార్థులు (బాలురు %–% 10,435, బాలికలు %–% 10,339) పరీక్షలు రాయనున్నారు.

పరీక్షా కేంద్రాలకు సంబంధించిన ముఖ్య సూచనలు
విద్యార్థులు ఉదయం 9:00 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్షా కేంద్రం నుండి బయటికి వెళ్లడానికి అనుమతి లేదు. సున్నితమైన పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయబడింది. హాల్లోకి చీఫ్ సూపరింటెండెంట్ తప్ప ఎవరూ మొబైల్ ఫోన్ తీసుకురావద్దు.

అభ్యర్థులకు ముఖ్య సూచనలు:
హాల్ టికెట్ తప్పనిసరిగా తీసుకురావాలి. సెల్ఫోన్లు, క్యాలిక్యులేటర్లు, బ్లూటూత్ డివైజులు, స్మార్ట్ వాచ్లు తదితర ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబడవు. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్, ఇంటర్నెట్ షాపులు మూసివేయాలని ఆదేశించాం. పరీక్షా కేంద్రాల వద్ద గుమికూడడం నిషేధం %–% 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. మాల్ప్రాక్టీస్కి సంబంధించి ముఖ్య గమనిక:లి విద్యార్థులు ఎటువంటి మాల్ప్రాక్టీస్ లేదా అనైతిక చర్యలకు పాల్పడితే, ఏపీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీస్ అండ్ అన్ఫైర్ మీన్స్) యాక్ట్, 1997 ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడతాయి. విద్యార్థుల సౌకర్యార్థం మంచినీటి సదుపాయం



పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేయబడింది. బ్యాగులు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల భద్రతకు పూర్తి బాధ్యత అభ్యర్థులదే.

# పార్కులకు నోచుకోని పార్వతీపురం ప్రజలు...

- కాలనీల లే అవుట్ లలో కానరాని పార్కులకు కేటాయించిన స్థలాలు
- బీడుగా ఉన్న ఎస్.ఎన్.ఎం., కాంప్లెక్స్ సమీపంలోని పార్క్ స్థలాలు..
- వైసిపి, టిడిపి పాలనలో పార్కుల అభివృద్ధి శూన్యం
- తక్షణమే పార్కుల అభివృద్ధి చేపట్టాలని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మార్చి -16,** అధికారుల అలసత్వం, పాలకుల నిర్లక్ష్యం వెరసి పార్వతీపురం ప్రజలు పార్కులకు నోచుకోవటం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ఆదివారం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం నియోజకవర్గం ఇన్చార్జ్ బత్తిన మోహనరావు, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా చైర్మన్ వంగల దాలినాయుడు, కాంగ్రెస్ పార్టీ పార్వతీపురం మండల అధ్యక్షులు తెల్ల గౌరీ శంకర్రావు తదితరులు పార్వతీపురంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం పట్టణం జిల్లా కేంద్రమైనప్పటికీ చర్చి వీధిలో ఉన్న ఒకే ఒక్క పార్కు తప్ప ప్రజలకు పార్కులు అందుబాటులో లేకపోవడం శోచనీయమన్నారు. పార్వతీపురం పట్టణం నాలుగు దిక్కుల కొత్త కాలనీలతో విస్తృతం అయిందన్నారు. ఆయా కాలనీలు ఏర్పాటుచేసిన సమయంలో ఆయా లే అవుట్ లలో పార్కుల కోసం కేటాయించిన స్థలాలు ప్రస్తుతం కానరావడం లేదన్నారు. ఆయా స్థలాలు అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో దాదాపు కబ్జాకు గురయ్యాయని ఆరోపించారు. ఎస్. ఎన్.ఎం. నగర్ లో, ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుకన ఉన్న పార్కుల స్థలాలు అభివృద్ధి చేయకపోవడంతో బీడుగా ఉన్నాయన్నారు. ఒక పార్కు స్థలం పశువుల మేతకు ఉపయోగపడుతుండగా, మరో పార్కు స్థలం మున్సిపల్ వాహనాల పార్కింగ్ కు వినియోగిస్తున్నారు. పట్టణ ప్రజలు ఉదయం, సాయంత్రం సమయంలో కాసింత సేద తీరేందుకు పార్కుకు వెళదామన్నా ఆశపడుతున్నప్పటికీ ... పార్వతీపురంలో పార్కులు లేక వారికి నిరాశే ఎదురవుతుందన్నారు. పిల్లలు ఆటపాటల ఆశలకు పార్కులు అందనంత దూరంలో ఉన్నాయన్నారు. ఇదంతా టిడిపి, వైసిపి పాలకుల వైఫల్యమే అని ఆరోపించారు. బెలగాం చర్చి వీధిలో ఉన్న మున్సిపల్ పార్కు బెలగాంలోని కొంతమంది ప్రజలకు మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. ఇక కొత్తవలస, రాయగడ రోడ్డు, జగన్నాథపురం, వైకెయం కాలనీ, టౌన్ ప్రాంతాల ప్రజలతో పాటు కొత్తగా ఏర్పడిన కాలనీలకు చెందిన ప్రజలు పార్కులకు నోచుకోవటం లేదన్నారు. గ్రేడ్ వన్ మున్సిపాలిటీ, జిల్లా కేంద్రమైన పార్వతీపురంలో పార్కుల అభివృద్ధి చేయకపోవడం అధికారుల పాలకుల నిర్లక్ష్యానికి తార్కాణం అన్నారు. తక్షణమే సంబంధిత పాలకులు, అధికారులు స్పందించి అన్ని ప్రాంతాలలో ప్రజలకు అందమైన పార్కులను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

## జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలకు నగర క్రీడాకారులు అభినందించిన రాష్ట్ర అధ్యక్షుడు డా . కేఎన్ఆర్



**గాజువాక :పెన్ పవర్ , మార్చి 16** పాతకర్నవానిపాలెం బిజేపి కన్వీనర్ , రాష్ట్ర కిక్ భాక్సింగ్ సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కరణంరెడ్డి నరసింగరావు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కిక్ బాక్సింగ్ సంఘం అధ్యక్షుడు గంటా నూకరాజు అధ్యక్షతన ఆత్మీయ సమావేశం జరిగింది. ముఖ్య అతిధిగా పాల్గొన్న కరణంరెడ్డి నరసింగరావు మాట్లాడుతూ మార్చి నెల 20 నుండి 25వ తేదీ వరకు ఉత్తర్ ప్రదేశ్ లో సువార్తి యూనివర్శిటీలో జరగనున్న జాతీయ స్థాయి యూనివర్సిటీల కిక్ బాక్సింగ్ పోటీలకు జిల్లాలో ఆంధ్ర యూనివర్సిటీ మరియు జేఎస్టీయూ యూనివర్సిటీ నుండి ఆరుగురు క్రీడాకారులు వెళ్లనున్నట్లు తెలిపారు. వారికి అబినందనలు తెలుపుతూ విజేతలుగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు ప్రోత్సాహం అందిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ కోచ్ మరియు రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్, నూకరాజు,కోచ్లు ఆనంద్, వెంకట్,టైగర్ పవర్ కిక్ బాక్సింగ్ క్లబ్ నుండి జాతీయ పోటీలకు ఎంపికైన శ్రావణ్ కుమార్ ,సూరజ్ తరుణ్ ,గంట అజయ్ ,దినేష్ ,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిద్ధి వినాయక ఆలయ వార్షికోత్సవం

- అన్న సమారాధన లో పాల్గొన్న వెలగపూడి ప్రతాప రుద్ర



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 17:** విశాఖ తూర్పు 12,వ వార్డు, గనబాబు నగర్ లో గల సిద్ధి వినాయక ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమానికి తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి తనయుడు వెలగపూడి ప్రతాప్ రుద్ర పాల్గొని స్వామివారి ఆశీస్సుల అనంతరం అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నసమారాధనకు స్థానికంగా ఉన్న ప్రజలే కాకుండా సమీప ప్రాంతాల భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలోవార్డు అధ్యక్షులు గాడి సత్యం,కాయత గోవిందరావు,కొయ్య పైదిరాజు,మక్కా దామోదర్ లోవరాజు,శ్రీను రమణ ఆలయ కమిటీ సభ్యులు, గనబాబు నగర్ గ్రామప్రజలు పాల్గొన్నారు

## పాడేరు ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాం

చింతపల్లి జడ్పిటిసి పోతురాజు బాలయ్య



**చింతపల్లి పెన్ పవర్ మార్చి 16:-**పాడేరు శాసన సభ్యులు మత్యరాస విశ్వేశ్వరరాజు పై చింతపల్లి పార్టీ మండల అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చింతపల్లి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య,మండల కన్వీనర్ పాంగి గణబాబు అన్నారు.సమస్యలు ఉంటే కూర్చోని చర్చించుకోవాలే తప్ప ఈవిధంగా ప్రతికల ద్వారా శాసనసభ్యులు ను పార్టీ నీ కించపరిచే విధంగా ప్రకటనలు చేయడం తగదన్నారు, ఎం ఎల్ ఎ గా జిల్లా అధ్యక్షులు గా నియోజకవర్గం బాధ్యులు గా నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకుని పార్టీ పటిష్టతకు ఎంతో పాటు పడుతున్నారని అలాంటిది ఆయన పై ఇలాంటి దిగజారుడు ప్రకటనలు చేయడం మంచిది కాదని అన్నారు.కార్యకర్తలకు గానీ నాయకులకు గానీ ఏ సమస్య వున్నా ఆప్యాయతగా పలకరించి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న విశ్వేశ్వరాజు పై విమర్శలు చేయడం మంచిది కాదు అని అన్నారు.ఎంఎల్ఏ గారు బందువులు,మిత్రుల, కార్యకర్తల శుభకార్యాలకు ఆశుభకార్యాలకు వెళ్లినా దానిని కూడా వక్రీకరించి ప్రకటనలు చేయడం ఆయన దిగజారుడు తనానికి నిదర్శనంఅనిఅన్నారు.

ఈమధ్య కాలంలో పార్టీ అధిష్టానం తీసుకొనే నిర్ణయాల ప్రకారం పార్టీ పదవులు అనుబంధ విభాగాల పదవుల మార్పులు చేర్పులు జరుగుతున్నాయనీ దానితో తన పదవి ఎక్కడ ఊడుతుందోనీ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.ఈరోజు చింతపల్లి మండలం లో పార్టీ చాలా పటిష్టంగా ఉందనీ దీనికి కారణం కీ.శే.వైఎస్.రాజశేఖర్ రెడ్డి తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి గిరిజన ప్రాంతాలకు,గిరిజనులకు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే అదే క్రమంలో కార్యకర్తలు, నాయకులు, సమన్వయం తో కలిసి కట్టుగా పనిచేయడం వలనేని అన్నారు.పార్టీ అధికారంలో లేక పోయినా నియోజకవర్గం బాధ్యులు గా జిల్లా అధ్యక్షులు గా పార్టీ పటిష్టతకు ఎంతో కృషి చేస్తున్న దమ్మున్న నాయకుడు విశ్వేశ్వర రాజు అనీ కొనియాడారు, శాసన సభ్యులు మత్యరాస విశ్వేశ్వరరాజు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన చింతపల్లి మండల పార్టీ అధ్యక్షుడు పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పార్టీ అధిష్టానాని కోరుతామన్నారు.

## అరిలోవ లో పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుక





స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 17: ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కావాలని 1952 సంవత్సరంలోయాభై ఎనిమిది రోజులు నిరాహార దీక్ష చేస్తూ అమరుడైన పొట్టి శ్రీరాములు 191 మార్చి 16న జన్మించారు. గాంధీజీ కి ప్రియ శిష్యుడుగా ఉంటూ క్విట్ ఇండియా ఉద్యమం ఉప్పు సత్యాగ్రహం మొదలగు స్వతంత్ర పోరాట ఉద్యమాల్లో పాల్గొన్నారు.ఆయనకు అమరజీవి ఆంధ్ర జాతిపితగా ఆయనకు ఉన్న బిరుదులు. 1901 మార్చి16 న జయంతిని రాష్ట్రం మొత్తం నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా తూర్పు నియోజకవర్గం ఆరిలోవ ప్రాంతంలో గల ఆయన విగ్రహానికి ఆరిలోవ ఆర్య వైశ్య సేవా సమైక్య ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సత్యవరపు రెడ్డియ్య గుప్త,బుడ్జెపు సన్యాసిరావు, రాంబాబు, సూరిబాబు,నాగేశ్వరరావు, వీరబాబు,సురేష్.మురళి తదితరులు పాల్గొన్నారు. టిడిపి 12 వార్డ్ అధ్యక్షుడు గాడి సత్యం.11 వ వార్డ్ ముగడ రాజారావులు నివాళులు అర్పించారు.

## జీవీఎంసీలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 16. :** ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహా రదీక్ష చేసి, ప్రాణాలర్పించి ,అమర జీవి యైన మహాపురుషుడు, స్వాతంత్ర్య సమరయోధులు శ్రీ పొట్టి శ్రీరాములు అని జీవీఎంసీ వ్యయ పరిశీ లకులు సి. వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. ఆదివా రం ఆయన జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జీవీఎం సీ ప్రధాన కార్యాలయంలో శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని జీవీఎంసీ ఉద్యోగులతో కలిసి నిర్వహించారు. ఈ జయంతి కార్యక్రమం లో జీవీఎంసీ వ్యయ పరిశీలకలు వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన భారతీయ స్వాతంత్ర్య సమర యోధుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జ యంతిని రాష్ట్ర వేడుకగా ఆంధ్ర రాష్ట్రం అంతా జరుపుకుంటున్నారని , 1901 మార్చి16న జన్మించిన శ్రీ పొట్టి శ్రీరాములు ఆంధ్రులకు ప్రాత:. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూ తుడై, మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయులు, త్యాగ పురుషులని అన్నారు. ఆయన సామాజిక న్యా యం మరియు దళితుల అభ్యున్నతికి నిబద్ధ తతో , వారి హక్కుల కోసం మరియు మతప రమైన ప్రదేశాలకు ప్రాప్యత కోసం వారి త్యాగ నిరతిని గుర్తు చేశారు.మహాత్మా గాంధీ ప్రభావం తో ఉప్పు సత్యాగ్రహం మరియు క్విట్ ఇండి యా ఉద్యమం వంటి ప్రధాన స్వాతంత్ర్య ఉద్య మాలలో పాల్గొని అనేకసార్లు జైలు శిక్ష అను భవించి సస్య శ్యామలమైన ఆంధ్ర రాష్ట్రాన్ని వారి త్యాగంతో మనకు అందించిన మహనీయులు శ్రీ పొట్టి శ్రీరాములు ప్రజల హృదయా లలో చిరస్థాయిగా నిలిచి ఉంటారని వారి సేవలను , త్యాగాలను వ్యయ పరిశీలకులు కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఆఫీస్ ఇంచార్జ్ ఆనంద్, సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, జీవీఎంసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల మరణాలు ప్రభుత్వ హత్యలే



పాడేరు ప్రాజెక్టు అధికారి,
గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ పై క్రమశిక్షణ చర్య తీసుకోవాలి
జడ్పిటిసి పోతురాజు బాలయ్య డిమాండ్

**చింతపల్లి పెన్ పవర్ మార్చి 16:-**హెూళో పండుగ రోజున చింతపల్లి ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న ఆరోవ తరగతి విద్యార్థి నీటి కుంట లో పడి మరణించడం చాలా బాధాకరం అని చింతపల్లి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈసంధర్బంగా ఆయన మాట్లాడుతూ అధికారులు పాఠశాలలో పరిమితికి మించి విద్యార్థులను చేర్పించి కనీస సదుపాయాలు కల్పించకపోవడం వలన విద్యార్థులు స్నానాలకు, కాలకృత్యాలు తీర్చుకోవడానికి బయటకు వెళ్ళవలసిన పరిస్థితి. దీనివలన విద్యార్థులు ప్రమాదవసాత్తు మరణించడం జరుగుతుంది. అన్ని గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలలో పరిమితికి మించి విద్యార్థులు ఉన్నారు. వారికి మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు అదికారులు పూర్తిగావిఫలమైయ్యారు. అందువలనేఈఅనార్థాలు జరుగుతున్నాయి. గిరిజన ఆశ్రమాల్లో విద్యార్థుల రేస్యో ప్రకారం ఉపాధ్యాయులు లేరు. బోదనేతర సిబ్బంది లేరు. బాలికల పాఠశాలలలో కనీసం వాచ్ మెన్సు లేరు. విద్యార్థులకు ఏరోగాలు వచ్చినా సంబంధించిన ఉపాధ్యాయులే చూసుకోవాలి. గతంలో హెల్త్ వర్కు ఉండేవారు వారిని తోలగించారు. పాఠశాలలో విద్యార్థులు మరణిస్తే ఉపాధ్యాయులను బాధ్యులను చేసి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోని సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజసం. పరిమితికి మించి విద్యార్థులను చేర్పించడం, ఎటువంటి మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం ప్రభుత్వం, ఉన్నతాధికారుల నిర్లక్ష్యం కాదా? క్రమశిక్షణ చర్యలు తీసుకొంటే సంబంధించిన డిడి ని ప్రాజెక్టు అధికారి పై క్రమశిక్షణ తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను అంతేగానీ ఉపాధ్యాయులను బాధ్యులను చేసి వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాడాన్ని వ్యతిరేకిస్తున్నాను. మీరు అదికారులు గా ఆయా పాఠశాలల్లో అన్నీ వసతులు కల్పించి ఉపాధ్యాయులు బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తే అప్పుడు క్రమశిక్షణ చర్యలు తీసుకొంటే హర్షిస్తాం. అంతేగానీ ఏ పరిస్థితుల్లో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయో కనీస విచారణ జరపకుండా ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం ఎంతవరకు సమంజసం. పాఠశాలలో కనీస సదుపాయాలు లేవు. ఒకొక్క పాఠశాల లో వందలమంది విద్యార్థులను చేర్పించుకొంటున్నారు. డార్మెంటు సదుపాయాలు లేక ఒకొక్క గదిలో కిక్కిరిసి ఉండి చాలా ఇబ్బందికరమైన పరిస్థితుల్లో విద్యార్థులు ఉన్నారు. వీరు గిరిజనులే కాదా ఎలాగైనా ఉంటారనే బావన అధికారులలో ఉంది. దీనికి ఉదాహరణే విద్యార్థి మరణం. విధ్యార్థి మరణించి మూడు రోజులైనా ప్రభుత్వం నుండి గానీ అధికారుల నుండి గానీ ఎటువంటి స్పందన లేదు. తూతూమంత్రంగా సంబంధించిన డిడి గారు వచ్చి ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తున్నామనీ చెప్పి వెళ్ళారు తప్ప విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని గానీ,ఏకోశానా అనలేదు. అది ఈప్రభుత్వానికీ అధికారులకు గిరిజనుల పట్ల ఉన్న శ్రర్ధ. అదే గిరిజనేతరులైతే ఆగమేఘాల మీద స్పందించి ఎక్స్ గ్రేసియాలు, అన్ని సదుపాయాలు కల్పించి భాదిత కుటుంబాని ఆదుకొనేవారు. బాధిత కుటుంబాన్ని ఆదుకోవడం లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఈవిషయం పై గిరిజన మేధావులు,పెద్దలతో చర్చించి జాతీయ ఎస్ టి కమీషన్ వారిని, జాతీయ మానవ హక్కుల కమిషన్వారినిఆశ్రయిస్తామనీహెచ్చరిస్తున్నారు

## గృహ నిర్మాణాలకు అదనపు సాయంపై హర్షం వ్యక్తం చేసిన గృహ లబ్ధిదారులు

- పీఎం జన్ మన్ గృహాలకు లక్ష రూపాయలు అదనపు సాయం అందించటం హర్షనీయం
- దామనాపల్లి ఉప సర్పంచ్ గెమ్మెలి చిలకమ్మా

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 16:** షెడ్యూల్ తెగల్లో అత్యంత వెనుకబడిన వర్గమైన ఆదిమ జాతి ఆదివాసీలు( పీవీటిజి ) లకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసింది. వారి సొంతింటి కల నెరవేర్చేందుకు చర్యలు చేపట్టింది. పీఎం జన్ మన్ పథకంలో భాగంగా అర్హులైన పివిటిజి లకు భారీ సంఖ్యలో పక్కా గృహాలను చేసింది. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం వీరికి అదనంగా లక్ష రూపాయలు అదనపు సాయం ప్రకటించింది. దీంతో గృహలబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీ ఉప సర్పంచ్ పీఎం జాన్ మాన్ గృహ లబ్ధిదారులతో కలిసి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న ఆదిమ జాతి గిరిజనులకు( పీవీటిజి) సొంతింటి కల నెరవేర్చటం కొరకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపించటం అభినందనీయమని, వారే ఆర్థిక స్థితిగతులను గమనించి గృహ నిర్మాణాలకు అదనంగా లక్ష రూపాయలు ప్రభుత్వం కేటాయించటం మా గృహ నిర్మాణాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని దీనివలన మా సొంతింటి కలలు సహకారం అవుతాయని ఆనందం వ్యక్తం చేశారు. గృహ నిర్మాణానికి లక్ష రూపాయలు అదనపు సాయం ప్రకటించిన ప్రభుత్వానికి పివిటిజి ఆదిమ జాతి గిరిజనుల తరపున కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అలాగే గృహ లబ్ధిదారులు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గృహాలు నిర్మించుకోవాలని కోరారు. పలువురు పీఎం జాన్ మాన్ గృహలబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. బిల్లులు వేగంగా మంజూరు అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దలు గెమ్మెలి సుబ్బారావు,అచ్చిబాబు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి కి చంద్రబాబు కృషి

- జగన్ హయాంలో వ్యవస్థలన్నీ గొప్ప కూలిపో యాయి
- టి.డి.పి అధ్యక్షులు గండి బాబ్జి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 16** :చంద్రబాబు నాయుడు సీ.ఎం.గా పగ్గాలు చేప ట్టే నాటికి సుమారు 11 లక్షలు కొట్లు అప్పులతో ఈ రాష్ట్రం ఉందని అన్నారు. ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ
కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర అభివృద్ధి కి
చంద్రబాబు కృషి చేస్తున్నారు.జగన్ హయాంలో వ్యవస్థలన్నీ కుప్ప కూలిపోయాయి, హంద్రీ నీవా, తోటపల్లి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి వంటి ప్రాజెక్టులు ఆగిపోయాయి అని అన్నారు చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఉమ్మడి విశాఖ ఉత్తరాంధ్ర జిల్లాలో 2 లక్షలు కొట్లు అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టారు. పో లవరం కోసం 15 వేల కోట్లు అభివృద్ధి పను లు చేస్తున్నారు.15000 కోట్ల రూపాయిల విద్యుత్ ఉత్పత్తి చేసిన ఘనత చంద్రబాబుదే అని చెప్పా రు సూర్య ఘర్ ద్వారా సోలార్ విద్యుత్ అం దిస్తున్నారు. గత ఐదేళ్లలో రహదారులు 3500 0 కిలోమీటర్లు రహదారుల పాడైపోయాయి. అమరావతి కి సంబంధించి రెండు వేల కోట్ల రిం గ్ రోడ్డు నిర్మాణం,అమరావతి కి అటు అనం తపురం లింక్ చేస్తూ రహదారి నిర్మాణం గ్రీన్ సిగ్నల్ వచ్చింది.హైదరాబాద్ లో 35000 ఐటి ఉద్యోగాలు కల్పన చంద్రబాబు నేతృత్వంలో జరిగింది అని గుర్తు చేశారు. దావొస్ పర్యటన తో 10లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తెచ్చారు.విశాఖ లో ఐటి ఫార్మా ద్వారా ఉపాధి సృష్టిస్తున్నారు.సంక్షేమ పథకాలు పేదలకు అందిస్తున్నారు.మహిళలకు స్వయం ఉపాధి అందిస్తున్నారు.మహిళలకు ఈ వి వాహనాలు ఇస్తున్నారు.విజయ సాయి రెడ్డి లాంటి వ్యక్తులు జగన్ కోసం మాట్లాడుతున్నారు అని ఎద్దేవా చేశారు విజయ సాయిరెడ్డి నిజాలు మాట్లాడు తున్నారు.విజయసాయిరెడ్డి లో పరివర్తన వ చ్చింది అని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గొంపా సత్యనారాయణ, ఉత్తర నియోజకవర్గం నాయకులు భరత్ పాల్గొన్నారు.

# పర్యాటక ప్రదేశాలను సందర్శించాలి







శారీరక శ్రమతో ఆరోగ్యం

ప్రతిరోజు ఒక గంట సమయం వ్యాయామానికి కేటాయించాలి

జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, అనకాపల్లి మార్చి 16:** ఆరోగ్యానికి శారీరక శ్రమ ఎంతో ఉపయోగకరమని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. ఆదివారం యోగా లైఫ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సైకిల్ ర్యాలీను పాడేరు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ తో కలిసి ఆమె ప్రారంభించారు.

యోగా లైఫ్ వారి ఆధ్వర్యంలో పర్యాటక ప్రాంతాలపై ప్రచారం చేస్తూ తుంపాలలో గల యోగా లైఫ్ ఫౌండేషన్ భవనం నుండి పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి మీదుగా బొజ్జన్న కొండ వరకు నిర్వహించిన ఆరోగ్యానికి, పర్యావరణానికి హితమైన సైక్లింగ్ ర్యాలీ లో పాల్గొన్నారు .

అనంతరం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ విలేకరులతో మాట్లాడుతూ మనిషి ఆరోగ్యంగా ఉండుటకు శారీరక శ్రమ చాలా అవసరమని తెలిపారు. ప్రతిరోజు కనీసం ఒక గంట వ్యాయామానికి సమయం కేటాయించాలన్నారు. రోజువారీ కార్యకలాపాలలో సైక్లింగ్ ఒక భాగం చేసుకోవాలన్నారు. వ్యాయామం వల్ల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, పిల్లలకు వ్యాయామం తప్పనిసరి చేయాలని తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి బాగుంటే కరోనా వంటి వ్యాధులు వచ్చినప్పుడు శరీరం ఎదుర్కొంటుందని తెలిపారు. వ్యాధులు వచ్చినప్పుడు ఆసుపత్రికి డబ్బులు ఖర్చు పెట్టే కంటే, సైకిల్ కొనుక్కుని తొక్కడం ద్వారా ఆరోగ్యం ఆనందం వస్తుందని తెలిపారు.

పాడేరు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ మన వారసత్వ సంపద, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. బొజ్జన్న కొండను పర్యాటకంగా ప్రమోట్ చేయడంతో పాటు, ఆరోగ్యానికి వ్యాయామం ఒక సాధనంగా ఉపయోగపడుతుందని ప్రచారం చేస్తూ యోగాలైఫ్ ఫౌండేషన్ వారు నిర్వహించిన సైకిల్ ర్యాలీలో పాల్గొనడం సంతోషకరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన అనకాపల్లి జిల్లా కలెక్టర్ మరియు యోగ ఫౌండేషన్ వారికి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో యోగా లైఫ్ ఫౌండర్ కె. బాబురావు, యోగ మాస్టర్లు దీపిక, రమాదేవి, మణికంఠ, మహాలక్ష్మి , స్థానిక డాక్టర్లు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.







# ఆంధ్రరాష్ట్రము పొట్టి శ్రీరాములు త్యాగఫలం



జిల్లా రెవిన్యూ అధికారి వై ఎస్ వి కె జి ఎస్ ఎల్ సత్యనారాయణరావు





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్,అనకాపల్లి, మార్చి, 16:** అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించారు. జిల్లా రెవిన్యూ అధికారి వై ఎస్ వి కె జి ఎస్ ఎల్ సత్యనారాయణరావు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
పొట్టి శ్రీరాములు 1901 మార్చి 16న మద్రాసు, జార్జిటౌన్, అణ్ణాపిళ్ళై వీధిలోని 165వ నంబరు ఇంటిలో గురవయ్య, మహాలక్ష్మమ్మ దంపతులకు జన్మించారని తెలిపారు. వారి పూర్వీకులది ప్రస్తుత ప్రకాశం జిల్లా లోని కనిగిరి ప్రాంతంలోని పడమటిపల్లె గ్రామమని, స్వర్గీయ పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగా ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు గాంధేయమార్గంలో నిరాహారదీక్ష చేసి ఆశయసాధన కోసం కర్తవ్య దీక్ష సాధనకు ప్రాణాలను తృణప్రాయంగా వదిలి అమరజీవిగా నిలిచారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టి ఎన్ టి యు సి లో చేరిన విశాఖ ఉక్కు కార్మికులు

**గాజువాక: పెన్ పవర్, మార్చి 16:**రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు సమక్షంలో స్టీల్ ప్లాంట్ టి ఎన్ టి యు సి లో వివిధ కార్మిక సంఘాల నుండి చేరారు .ఈ సందర్భంగా గాజువాక నియోజకవర్గం శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్లాంట్ ప్రగతి తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థ అయిన టి ఎన్ టి యుసి పనిచేస్తుందని అన్నారు ఈ సందర్భంగా యూనియన్ లో చేరిన ప్రతి ఒక్కరిని అభినందిస్తూ యూనియన్ బలోపేతకు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమానికి స్టీల్ ప్లాంట్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జి ఆంజనేయులు, పి యువతేజ ఈఏ నాయుడు గంప కుటుంబరావు ,బి ఏ నాయుడు ఎస్ రవి కె కిషోర్ ఈర్ల అప్పారావు ఎస్ ఆచారి ఎస్ అప్పారావు స్టీల్ టి యన్ టి యు సి ఉపాధ్యక్షుడు కోన సోమినాయుడు మండవ రఘు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ బొబ్బిలి లక్ష్మీ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 16:** ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని రింతాడ పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ బొబ్బిలి లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. ప్రతి దుకాణం దారుని వద్దకు వెళ్లి ప్లాస్టిక్ కవర్ల నిషేధం గురించి వివరించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకం నిషేధం గురించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అరుణ్ కుమార్, వైసీపీ సీనియర్ నాయకులు బొబ్బిలి వెంకటరావు, వార్డు సభ్యులు, కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏ.పీ.ఎస్.ఆర్టీ.సీ ఉచిత బస్సు ప్రయాణం

విద్యార్థుల హాల్ టికెట్ తో పల్లెవెలుగు, అల్ట్రా పల్లివెలుగు సిటీ ఆర్డినరీ బస్సు ప్రయాణం



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, మార్చి 16** :విశాఖపట్నం జిల్లాలో ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ బి. అప్పలనాయుడు పదో తరగతి ఎగ్జామినేషన్ కు తదుపరి ఏర్పాట్లు చేసి ఉన్నా రు.మార్చి 17వ తారీకు నుండి 31 మార్చి వ రకు జరిగే ఎస్ఎస్సి ఎగ్జామినేషన్ కు ఏ.పీ ఎస్.ఆర్టీ.సీ ఉచితంగా విద్యార్థుల హాల్ టికెట్ తో పల్లెవెలుగు, అల్ట్రా పల్లివెలుగు సిటీ ఆర్డినరీ బస్సు ప్రయాణం కల్పిస్తున్నది. విద్యార్థులకు ఎటువంటి బస్సు పాసు అవసరం లేదు. విద్యా ర్థుల హాల్ టికెట్స్ ప్రతిపాదికతే పల్లె వెలుగు సిటీ ఆర్డినరీ బస్సులలో ఫ్రీగా ఉచితంగా అను మతించ బడుచున్నది. విద్యార్థులు ఈ అవకా శాన్ని వినియోగించుకోవలసిందిగా కోరడమైన ది. పదో తరగతి ఎగ్జామినేషన్స్ ఉదయం 9:30 నిమిషాల నుండి 12.45 నిమిషాల వరకు ఎగ్జా మ్ ఉండును. విశాఖ జిల్లాలో ఉదయం 7 గం టల నుండి డిపో మేనేజర్స్ సూపర్వైజర్స్ కంట్రోలర్ వివిధ ముఖ్యమైన కూడలిలో ఉండి విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి బస్సులలో ఇబ్బంది లేకుండా ఈ పరీక్ష రోజులను చర్యలు తీసుకుని ఉన్నారు.

# ఘనంగా కిడ్స్ కాన్వకేషన్





**గాజువాక :పెన్ పవర్ ,మార్చి 16 :**పారిశ్రామిక ప్రాంతం వడ్లపూడి ఆర్ హెచ్ కాలనీలో కమ్యూనిటీ వెల్ఫేర్ సెంటర్లో గ్యాలన్ట్రీ కిడ్స్ పారడైస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కిడ్స్ కాన్వకేషన్ ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా సర్టిఫికెట్ ప్రధానం తో పాటు మెడల్స్ బహూకరించారు . విద్యార్థులను ప్రోత్సహిస్తూ చేస్తున్నటువంటి ఈ కార్యక్రమానికి అందరిని ఆకట్టుకుంది . చిన్నారులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్కూలు యాజమాన్యం నిర్వహించిన కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ స్రవంతి, అతిథి కృష్ణవేణి, స్కూలు యాజమాన్యం సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం భావితరా లకు ఆదర్శం

- ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు
- జాయింట్ కలెక్టర్ కె మయూర్ అశోక్.

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మార్చ్ 16:** అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం భావిత రాలకు ఆదర్శమని జాయింట్ కలెక్టర్ కె మ యూర్ అశోక్ అన్నారు. పొట్టి శ్రీరాములు 125 వ జయంతి వేడుకలు సందర్భంగా ఆదివారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఆయన చిత్రపటా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు ప్రాణాలను కూడా ఫణంగా పెట్టిన మహోన్నత వ్యక్తి అని, ఆయన జీవితం ఎప్పటికీ అనుసరణీయమన్నారు. భా షా ప్రయుక్త రాష్ట్రా ఏర్పాటుకు తన ప్రాణాలను అర్పించిన అమరుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవాని శంకర్ , కలెక్టరేట్ పరిపాలన అధికారి ఈశ్వరరావు , కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి మరో షాక్.. 'గుంటూరు' మిస్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో ప్రతిపక్ష వైసీపీకి వరుస షాకులు తగులుతున్నాయి. ప్రధానంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ నేతల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు అవుతోంది. స్థానిక సంస్థల్లో అధికారంలో కొనసాగుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో పదువులు ఉన్నా వైసీపీ నేతలు ఉత్సవ విగ్రహాల్లా మిగిలిపోతున్నారు. దీంతో పవర్ లేని పోస్టులు ఎందుకంటూ స్వయంగా తప్పుకుంటున్నారు. కూటమి పార్టీల పక్కా స్కెచ్ తో పొమ్మనలేక పొగబెడుతున్నాయని కూడా అంటున్నారు. దీంతో మున్సిపల్ కార్పొరేషన్లలో ఇంకో ఏడాది పదవీకాలం ఉన్నా, మేయర్లు తప్పుకోవాల్సివస్తోందని అంటున్నారు. దీనికి తాజా ఉదాహరణ గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు అని చెబుతున్నారు. నాలుగేళ్ల క్రితం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తిరుగులేని మెజార్టీతో మేయర్ గా బాధ్యతలు స్వీకరించిన కావటి మనోహర్ నాయుడు తాజాగా తన పదవికి రాజీనామా చేశారు. అంతేకాకుండా వైసీపీని త్వరలో వీడుతానని ప్రకటించారు. ప్రస్తుతానికి తన రాజీనామాను కలెక్టరుకు పంపినా, పార్టీకి మాత్రం ఇంకా రాజీనామా చేయలేదు. మేయర్ రాజీనామాను కలెక్టర్ ఆమోదించిన తర్వాత పార్టీకి రాజీనామా చేస్తారని ఆయన కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి. గత ఏడాది కూటమి అధికారంలోకి వచ్చాక గుంటూరు రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి. టెక్నికల్ గా వైసీపీకి బలం ఉన్నప్పటికీ ఎక్కువ మంది కార్పొరేటర్లు టీడీపీకి మద్దతు ప్రకటించారు. దీంతో ఇటీవల నిర్వహించిన స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులే గెలిచారు. అదేవిధంగా మేయర్ మనోహర్ నాయుడి మాటకు ఏ మాత్రం విలువ లేకుండా చేస్తున్నారని అంటున్నారు. మేయర్ ఆదేశాలను కమిషనర్ ఎంతమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. మరోవైపు మేయర్ డ్రైవర్ ను తప్పించడంతోపాటు ఆయనకు తెలియకుండా స్టాండింగ్ కౌన్సిల్ సమావేశాలు నిర్వహించి అవమానిస్తున్నారని ఆవేదనతో మనోహర్ నాయుడు రాజీనామా చేసేశారు. ఇంకోఏడాది పదవీకాలం ఉన్నా, మేయర్ పీఠంపై కూర్చొని అవమానాలు భరించేకన్నా తప్పుకుని హాయిగా ఉండటమే మేలన్న ఆలోచనతో కావటి తన పదవికి రాజీనామా చేశారంటున్నారు. వాస్తవానికి ప్రస్తుతం టీడీపీలోకి జంప్ చేసిన కార్పొరేటర్ల బలంతో మేయర్ పై అవిశ్వాసం పెట్టి ఆయనను పదవి నుంచి దించే అవకాశం టీడీపీకి ఉందని చెబుతున్నారు. కానీ, ఆ పార్టీ మేయర్ పై అవిశ్వాసం పెట్టకుండా, ఆయనే తప్పుకునేలా స్కెచ్ వేసిందని అంటున్నారు. పొమ్మనలేక పొగబెట్టే విధంగా మేయర్ మాటకు విలువ లేకుండా చేయడం, ఆయనకు సమాచారం ఇవ్వకుండా కార్పొరేషన్ వ్యవహారాలు సాగిపోవడంతో మేయర్ ను అవమానించినట్లైందని అంటున్నారు. దీంతో అవమానాలు భరించలేక మేయర్ స్వచ్ఛందంగా తప్పుకున్నారని ప్రచారం జరుగుతోంది.

కాగా, కమ్మ సామాజికవర్గానికి చెందిన మేయర్ కావటి మనోహర్ నాయుడు వైసీపీపైనా అసంతృప్తిగా ఉన్నారని చెబుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనను చిలకలూరిపేట నుంచి పోటీ చేయించారు. ఆ ఎన్నికల్లో సుమారు 77 వేల ఓట్లు తెచ్చుకున్న కావటి, ఎన్నికల అనంతరం ఇన్చార్జిగా కొనసాగాలని భావించారు. అయితే ఎన్నికల అనంతరం మాజీ మంత్రి విడదల రజినికి తిరిగి చిలకలూరిపేట సమన్వయకర్త బాధ్యతలు అప్పగించడం కూడా కావటి జీర్ణించుకోలేకపోతున్నారని అంటున్నారు. తనకు ఆశ పెట్టడమే కాకుండా, గత ఎన్నికల్లో పోటీకి దించి ఆర్థికంగా నష్టపోయేలా చేశారని పార్టీపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు చెబుతున్నారు. దీంతోనే మేయర్ పదవికి రాజీనామా చేయడంతోపాటు పార్టీ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నారని మనోహర్ నాయుడు అనుచరులు చెబుతున్నారు. మేయర్ రాజీనామాతో గుంటూరు కార్పొరేషన్ కూటమి చేతికి చిక్కినట్లైనని అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## వైసీపీ డోర్స్ ఓపెన్.....చేరేది ఎవరు ?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలో విపక్ష పాత్రలో వైసీపీ ఉంది. ఆ పార్టీ గత తొమ్మిది నెలలుగా పరిమితమైన ప్రతిపక్ష పాత్రనే పోషిస్తోంది. క్యాడర్ లో ఇంకా జోష్ రావడం లేదు. లీడర్లలో నిస్తేజం అయితే వీడడం లేదు. అయితే కూటమి ప్రభుత్వం పది నెలల పాలన మీద ఇపుడిపుడే జనాలకు ఒక స్పష్టత వస్తోంది. ప్రయారిటీలు కూడా తెలుస్తున్నాయి.కూటమి ప్రభుత్వం మీద ఆశలు పెట్టుకున్న కొన్ని సెక్షన్లలో అయితే తమ హామీలు తీరడం లేదని వైరాగ్యం వస్తోంది. దాంతో ఏమైనా గ్రాఫ్ వైసీపీ వైపు మళ్ళుతుందా అన్న చర్చ ఉంది. ఇవన్నీ పక్కన పెడితే వైసీపీ మీద అలిగి ఆ పార్టీ టికెట్లు ఇవ్వలేదని కోపగించి పార్టీని ఎన్నికల ముందు వీడి వెళ్ళిన వారు కాస్తా ఇపుడు కొందరైనా వెనక్కి రావాలని అనుకుంటున్నారుట.నిజం చెప్పాలంటే వీరంగా వైసీపీకి చెందిన వారే. వారే అయిదేళ్ళ పాటు అధికారంలో ఉన్నారు. అయితే కూటమి పార్టీలలో చేరితే తమకు అధికారంలో వాటా దక్కుతుందని భావించారు. ఆ విధంగా వారు ఆ వైపునకు వెళ్ళారు. కానీ అధికారంలోకి కూటమి వచ్చింది కానీ అక్కడ పదవులకు బోలెడన్ని లెక్కలు ఉన్నాయి.ఏ పదవి వచ్చినా మూడు పార్టీలూ సర్దుకోవాలి. పైగా అనేక సమీకరణలు పనిచేస్తాయి. దాంతో బయట నుంచి వెళ్ళిన వారికీ మరీ ముఖ్యంగా వైసీపీలో అయిదేళ్ళ పాటు అధికారం అనుభవించిన వారికి పదవులు ఇవ్వడం అంటే అసలు కాని పనిగా ఉంది. దాంతో వారిలో కొందరికి తొందరగా జ్ఞానోదయం అయి ఘర్ వాపసీఎ అన్నట్లుగా వెనక్కి రావాలని చూస్తున్నారుట.అలా చూస్తే కనుక అనంతపురం జిల్లా రాయదుర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తిరిగి వైసీపీ వైపు చూస్తున్నారని అంటున్నారు. ఆయనకు ఎన్నికల ముందు టికెట్ ఇచ్చేందుకు జగన్ నిరాకరించారు. దాంతో ఆయన ఆవేశపడి బీజేపీలో చేరారు. ఇపుడు అక్కడ ఉండలేక ఆయా వైసీపీ నీడకు రావాలని చూస్తున్నారు. ఆయన తాను వైసీపీలో చేరుతాను అని కబురు పంపారని తెలుస్తోంది. ఆయనను చేర్చుకోవడానికి జగన్ ఓకే చెప్పారని అంటున్నారు.ఒక మంచి ముహూర్తం చూసి ఆయన మెడలో కండువా కప్పి తిరిగి పాత సభ్యుడిగా చేర్చుకోవడానికి చూస్తున్నారుట. ఆయన ఒక్కరే కాదు చాలా మంది రాయలసీమలో వైసీపీ నుంచి ఇతర పార్టీలలో చేరారు. వారిని కూడా చేర్చుకోవడానికి వైసీపీ చూస్తోంది అని అంటున్నారు.ఈ విధంగా వైసీపీ ద్విముఖ వ్యూహంతో ఉంది అని అంటున్నారు. ఒక వైపు వైసీపీ పాత కాపులను తీసుకుంటూ మరో వైపు కాంగ్రెస్ లోని నేతలను రప్పించుకుంటూ వైసీపీ బలంగా ఉందని చాటి చెప్పాలని చూస్తోంది అని అంటున్నారు. ఇక కూటమిలోని పార్టీల నేతలు అయితే ఇప్పట్లో రారు అని వైసీపీ డిసైడ్ అయింది అని అంటున్నారు.కానీ నాలుగేళ్ళకు పైగా కూటమిని అధికారం ఉంది. దాంతో వారు వచ్చేది ఉండదని అంటున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ డోర్స్ అన్నీ ఓపెన్ చేసి మరీ వచ్చే వారిని వచ్చినట్లుగా చేర్చుకోవాలని చూస్తోందిట. ఒక విధంగా వైసీపీలో వచ్చిన మార్పుగానే దీనిని చూస్తున్నారు. పార్టీని ఒకసారి వీడితే వారిని చేర్చుకోవడానికి వైసీపీ అధినాయకత్వం సుముఖంగా ఉండేది కాదు. కానీ ఇపుడు మాత్రం పార్టీ కోసం ఈ రకంగా చేస్తున్నారు అని అంటున్నారు. సో వైసీపీ డోర్స్ తెరిస్తే చేరేవారు ఎవరు అన్నదే పెద్ద చర్చగా ఉంది మరి.

# ఒక్క మీటింగ్... పవన్ ఇమేజ్ డౌన్

**హైదరాబాద్ పెన్ పవర్:** జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి అయ్యాక చాలా అట్టహాసంగా నిర్వహించిన ఆ పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిజంగా పార్టీకి దిశా నిర్దేశం చేసాయా. పార్టీలో కొత్త జోష్ ని తెచ్చాయా. లేక వివాదాల మయం చేశాయా. లేక పవన్ ఇమేజ్ పెరిగిందా తగ్గిందా అంటే దీని మీద అనేక చర్చలు అనేక విశ్లేషణలు వస్తున్నాయి. ఈ మీటింగ్ పవన్ ఇమేజ్ ని డౌన్ చేసింది అన్నదే మెజారిటీ విశ్లేషణలు చెబుతున్న మాట. పవన్ స్పీచ్ లో ఆవేశం ఉంది కానీ ఎన్నో అనవసర విషయాల కలగాపులగం ప్రస్తావనలు కూడా ఉనాయని అంటున్నారు. ఇక ఆయన ఈ సమావేశం నుంచి తాను బీజేపీకి గట్టి మద్దతుదారుడిని అని చెప్పదలచుకున్నారా లేక జాతీయ రాజకీయాలలో తన ప్రవేశం ఉంటుందని చాటాలని అనుకున్నారా అంటే ఏమో ఏమైనా అన్న మాటా వినవస్తోంది.




ఇక జనసేన ఆవిర్భావ సభ మీద సోషల్ మీడియా వేదికగా లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరపున మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ చేసిన ఒక వీడియో అయితే ఇపుడు తెగ వైరల్ అవుతోంది. ఆయన పవన్ 12 ఏళ్ళ రాజకీయ ప్రస్థానాన్ని ఒక్క మాటలో ఎలా చెప్పారూ అంటే అంతా పొంతన లేని తనం, నిలకడ నిబద్ధత లేని తనం అని ఘాటుగా విమర్శించారు. ఒక నాయకుడు నిజాయతీగా తన గురించి తాను చెప్పే విషయాలలో సైతం పవన్ పొంతన లేకుండా మాట్లాడారు అని ఆయన ఆక్షేపించారు. తాను ఎక్కడ పుట్టాను అన్న దాని మీద కూడా ఆయన అనేక ఊళ్ళు చెప్పారని తాను ఎక్కడ చదువుకున్నాను అన్న దాని మీద కూడా అనేక విషయాలు చెప్పారని పవన్ గతంలో మాట్లాడిన వీడియో సాక్షిగా గుర్తు చేశారు.

ఇక పవన్ తనకు కులం లేదని మతం లేదని చెబుతూనే కాపులు తనకు ఓటేయాలని కోరడాన్ని కూడా తప్పుపట్టారు. తాను బాప్టిజం తీసుకున్నాను అని చెప్పిన ఆయన మైనారిటీలు క్రిస్టియన్ల ఓట్లు వేయించుకుని ఎన్నికల్లో గెలిచాక సనాతనీగా మారడాన్ని ఆయితే ఆయన ఘాటుగా విమర్శించారు. అదృష్టవశాత్తు ఏపీలో ప్రజలకు మతోన్మాదం లేదని వారు శాంతి కాముకులు కాబట్టే పవన్ ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నా ఏపీ బాగానే ఉంది అని అన్నారు. పవన్ గతంలో చెప్పిన సెక్యూలరిజం, సోషలిజం అన్నవి ఏమయ్యాయని ఆయన నిలదీస్తున్నారు.

అసలు జనసేన పార్టీకి అంటూ ఒక సిద్ధాంతం ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఒక వైపు కమ్యూనిస్టులమని, లెఫ్టిస్టులమని చెబుతూ చేగువేరా అని చెప్పుకుని తిరుగుతూ ఇపుడు చూస్తే ఈ రోజు హిందూత్వాన్ని ఒక రైటిస్టు పార్టీగా అనుసరిస్తున్నారని తప్పుపట్టారు. యువత ప్రజలు జనసేన వెంటపడి తన కాలాన్ని విలువైన జీవితాన్ని వృధా చేసుకోవద్దని ఆయన లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరఫున విన్నపం కూడా చేశారు. ఈ రోజున దేశంలో మైనారిటీలు క్రిస్టియన్లు భయపడే వాతావరణం ఉందని అన్నారు. పవన్ లాంటి వారే ఈ రకంగా ఎన్నో యూటర్నులు తీసుకోవడం పట్ల అంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎక్కడైనా మెజారిటీల వైపు కాదు, మైనారిటీలకే అండగా ఉంటామని చెబుతారని అన్నారు.

ఇక ముప్పై వేల మంది అమ్మాయిలు మిస్ అయ్యారని పవన్ చెప్పి ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. సుగాలి ప్రీతీ కేసు ఏమి చేశారని నిలదీశారు. ఆ శాఖలన్నీ మీ దగ్గరే ఉన్నాయి, వారిని ఎందుకు వెనక్కి తీసుకుని రాలేకపోతున్నారని ప్రశ్నించారు. వాలంటీర్ల పొట్ట కొట్టమని పది వేల జీతం ఇస్తామని చెప్పి ఇపుడు నయవంచనకు గురి చేశారని నిందించారు. నా పార్టీని నా వారితో నింపను అని చెప్పిన పవన్ నాగబాబుని ఎలా తీసుకుని వస్తున్నారని ప్రశ్నించారు. కులం లేదని చెప్పి రెండు మంత్రి పదవులు కాపులకు ఇచ్చారని పవన్ మీద విరుచుకునిపడ్డారు. రాజ్యాంగం ప్రకారం రాగద్వేషాలు లేకుండా పాలిస్తామని చెప్పి కుటుంబానికి కాపుల కోసమే జనసేన పనిచేస్తోందని ఆయన తప్పుపట్టారు. సూపర్ సిక్స్ హామీలు నేరవేర్చి తీరాలని ఆయన డిమాండ్ చేశారు. మీరు ఏ హామీలు ఇచ్చారో వాటి నుంచి తప్పించుకోలేరని ఆయన మండించారు. డీలిమిటేషన్ తెస్తున్నా పవన్ నోరు విప్పలేదని అన్నారు. పవన్ బీజేపీ ఉత్తరాది ఆధిపత్యాన్ని నిలదీయడం లేదని ఆయన ప్రశ్నించారు. మొత్తానికి చూస్తే ఒక్క మీటింగ్ తో పవన్ ఇమేజ్ డ్యామేజ్ అయిందా అన్న చర్చ అయితే సాగుతోంది.

సోషల్ మీడియా వేదికగా చాలా మంది పవన్ ప్రసంగాన్ని తప్పుపడుతున్నారు. చేగువేరా గురించి మాట్లాడే హక్కు పవన్ కి లేదని సీపీఎం పొలిట్ బ్యూరో మెంబర్ అయిన బీవీ రాఘవులు ఘాటుగా రియాక్టు అయ్యారు. పవన్ పార్టీ దశ దిశా లేకుండా సాగుతోందని కూడా ఈ మీటింగ్ మీద అనేక మంది విమర్శలు చేస్తున్న నేపథ్యంలో నిజంగా ఈ సభ వల్ల పొలిటికల్ మైలేజ్ ఏమైనా వచ్చిందా అన్నదే ఇపుడు హాట్ టాపిక్ గా ఉంది.

# మహారాణా ప్రతాప్ వారసుడు ఇక లేరు.. వీరి చరిత్ర చూస్తే..

**హైదరాబాద్ పెన్ పవర్:** మేవార్ రాజకుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. రాజ్పుత్ రాజు మహారాణా ప్రతాప్ సింగ్ వారసుడు, హెచ్ఆర్.హెచ్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ చైర్మన్ అరవింద్ సింగ్ మేవార్ (81) ఆదివారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఉదయపూర్లోని సిటీ ప్యాలెస్లో తన నివాసంలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మరణ వార్తతో మేవార్ ప్రాంతంలో శోకసంద్రం అలుముకుంది. అరవింద్ సింగ్ మేవార్ చాలా కాలంగా వృద్ధాప్య సంబంధిత అనారోగ్యాలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. ఈ విషాద వార్తను మేవార్ రాజకుటుంబం అధికారికంగా ధృవీకరించింది. సోమవారం ఉదయపూర్లో అరవింద్ సింగ్ మేవార్ అంత్యక్రియలు జరగనున్నాయి. ఈ అంత్యక్రియలకు రాజకుటుంబ సభ్యులు, ప్రముఖులు, ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉంది.



**హెచ్ఆర్.హెచ్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ చైర్మన్ గా..**

అరవింద్ సింగ్ మేవార్ హెచ్ఆర్.హెచ్ గ్రూప్ ఆఫ్ హెూటల్స్ చైర్మన్ గా ఎన్నో సంవత్సరాలు పనిచేశారు. ఆయన నాయకత్వంలో ఈ హెూటల్స్ గ్రూప్ దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా గుర్తింపు పొందింది. రాజస్థాన్ యొక్క సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఆయన హెూటళ్లను అభివృద్ధి చేశారు. పర్యాటక రంగంలో ఆయన చేసిన కృషి ఎంతో ప్రశంసనీయం. అరవింద్ సింగ్ మేవార్ మరణం మేవార్ ప్రాంతానికి తీరని లోటు. ఆయన కేవలం ఒక రాజు వారసుడు మాత్రమే కాదు, ఆయన ప్రజలందరికీ ఆత్మీయుడు. ఆయన మరణ వార్తతో ఉదయపూర్ పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రజలు స్వచ్ఛందంగా తమ దుఃఖాన్ని వ్యక్తం చేస్తున్నారు. అరవింద్ సింగ్ మేవార్ జీవితం ఎందరికో ఆదర్శప్రాయమైనది. ఆయన తన వారసత్వాన్ని గౌరవిస్తూనే ఆధునిక ప్రపంచంలో తనదైన ముద్ర వేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుందాం. ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.

**మహారాణా ప్రతాప్ వారసత్వం:**

మహారాణా ప్రతాప్ సింగ్ (మే 9, 1540 – జనవరి 19, 1597) మేవార్ రాజ్యాన్ని పాలించిన గొప్ప రాజపుత్ర రాజు. ఆయన తన ధైర్యసాహసాలు, మొఘల్ చక్రవర్తి అక్బర్ యొక్క విస్తరణవాదానికి వ్యతిరేకంగా చేసిన పోరాటం కారణంగా భారతీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన హిందూ ధర్మం మరియు తన స్వతంత్ర రాజ్యాన్ని కాపాడుకోవడానికి చేసిన అలుపెరగని ప్రయత్నాలు ఆయనను ఒక స్ఫూర్తిదాయకమైన వ్యక్తిగా నిలిపాయి. మహారాణా ప్రతాప్ 1540 మే 9న రాజస్థాన్లోని కుంభల్గఢ్లో జన్మించారు. ఆయన తండ్రి మహారాణా ఉదయ్ సింగ్ %××%, మేవార్ రాజ్యాన్ని పాలించిన సిసోడియా రాజవంశానికి చెందినవారు. ఆయన తల్లి రాణి జీవత్ కన్వర్. ప్రతాప్ చిన్నప్పటి నుండి ధైర్యవంతుడుగా, బలవంతుడుగా పేరుగాంచాడు. ఆయన యుద్ధ విద్యలు, ఆయుధాల వినియోగంలో మంచి నైపుణ్యం సంపాదించాడు. 1572లో మహారాణా ఉదయ్ సింగ్ మరణించిన తరువాత ప్రతాప్ మేవార్ సింహాసనాన్ని అధిష్టించారు. ఆ సమయంలో మొఘల్ చక్రవర్తి అక్బర్ భారతదేశంలోని అనేక రాజ్యాలను తన ఆధీనంలోకి తెచ్చుకుంటున్నాడు. అనేక రాజపుత్ర రాజులు అక్బర్ ఆధిపత్యాన్ని అంగీకరించారు. కానీ ప్రతాప్ మాత్రం తన రాజ్యాన్ని స్వతంత్రంగా ఉంచాలని నిశ్చయించుకున్నారు. మహారాణా ప్రతాప్ మొఘలుల ఆధిపత్యాన్ని ఎప్పటికీ అంగీకరించలేదు. అక్బర్ అనేకసార్లు రాయబారులను పంపి ప్రతాప్ ను ఒప్పించడానికి ప్రయత్నించాడు, కానీ ప్రతాప్ తన నిర్ణయానికి కట్టుబడి ఉన్నాడు. ఇది చివరికి మొఘలులకు , మేవార్కు మధ్య తీవ్రమైన సంఘర్షణకు దారితీసింది. మహారాణా ప్రతాప్ , మొఘల్ సైన్యానికి మధ్య జరిగిన అత్యంత ముఖ్యమైన యుద్ధం హల్దీఘాటి యుద్ధం. ఇది 1576 జూన్ 18న రాజస్థాన్లోని హల్దీఘాటి వద్ద జరిగింది. ఈ యుద్ధంలో మహారాణా ప్రతాప్ స్వయంగా తన సైన్యానికి నాయకత్వం వహించారు. ఆయన యొక్క నమ్మకమైన గుర్రం చేతక్ ఈ యుద్ధంలో కీలక పాత్ర పోషించింది. ఈ యుద్ధంలో మొఘల్ సైన్యం చాలా పెద్దదిగా ఉన్నప్పటికీ, మహారాణా ప్రతాప్ , ఆయన సైనికులు అద్భుతమైన ధైర్యంతో పోరాడారు. అయితే, మొఘలుల సంఖ్యాబలం ఎక్కువగా ఉండటంతో ఈ యుద్ధంలో మేవార్ ఓడిపోయింది. అయినప్పటికీ మహారాణా ప్రతాప్ మొఘలులకు లొంగిపోకుండా అక్కడి నుండి సురక్షితంగా తప్పించుకున్నారు. హల్దీఘాటి యుద్ధం తరువాత కూడా మహారాణా ప్రతాప్ మొఘలులతో తన పోరాటాన్ని కొనసాగించారు. ఆయన అడవులు , కొండ ప్రాంతాలలో తలదాచుకుంటూ మొఘల్ సైన్యంపై మెరుపు దాడులు చేస్తూ వారిని ఇబ్బంది పెట్టారు. ఈ కష్ట సమయంలో ఆయనకు భిల్లులు , ఇతర గిరిజన తెగల ప్రజలు అండగా నిలిచారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, మహారాణా ప్రతాప్ తన సైన్యాన్ని తిరిగి నిర్మించుకున్నారు. ఆయన చిత్తూరు , ఇతర కోల్పోయిన ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించారు. తన జీవిత చరమాంకంలో ఆయన కొంతవరకు విజయం సాధించారు. తన రాజ్యంలో కొంత భాగాన్ని తిరిగి పొందగలిగారు. మహారాణా ప్రతాప్ 1597 జనవరి 19న 56 సంవత్సరాల వయస్సులో మరణించారు. వేటాడుతున్న సమయంలో జరిగిన ఒక ప్రమాదంలో ఆయన గాయపడ్డారు, దాని కారణంగా ఆయన మరణించారు. మహారాణా ప్రతాప్ తన ధైర్యం, పట్టుదల , దేశభక్తికి ప్రసిద్ధి చెందారు. ఆయన మొఘలుల ఆధిపత్యాన్ని ఎప్పటికీ అంగీకరించకుండా తన రాజ్యాన్ని స్వతంత్రంగా ఉంచడానికి చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తినిస్తుంది. ఆయన భారతీయ చరిత్రలో ఒక గొప్ప వీరుడిగా స్వాతంత్ర్య పోరాటానికి చిహ్నంగా నిలిచిపోయారు. రాజస్థాన్లో ఆయనను ఒక దేవుడిగా భావిస్తారు. ఆయన గౌరవార్థం అనేక స్మారక చిహ్నాలు.. విగ్రహాలు నిర్మించబడ్డాయి. ఆయన కథ నేటికీ ప్రజల హృదయాలలో నిలిచి ఉంది. ఆయన వారసుడు మరణంతో వీరి చరిత్ర ను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు.

# ఫీల్డ్ వదిలేస్తున్న దువ్వాడ ?

**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీకాకుళం జిల్లాకు చెందిన వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఫైర్ బ్రాండ్ పొలిటీషియన్ అన్నది తెలిసిందే. ఆయన దూకుడుగా రాజకీయం చేస్తారని పేరు. ప్రత్యేకించి శ్రీకాకుళం జిల్లాలో ఆయన కింజరాపు కుటుంబం మీద డైరెక్ట్ ఫైట్ అన్నట్లుగానే దశాబ్దాల నుంచి చేస్తూ వస్తున్నారు. ఆయన కాంగ్రెస్ ప్రజారాజ్యం నుంచి వైసీపీలో చేరారు. ఆయన ఎంపీగా ఎమ్మెల్యేగా పోటీ చేసినా విజయం అయితే దక్కలేదు. ఆయనను ఎమ్మెల్సీగా జగన్ అవకాశం ఇచ్చి పెద్దల సభకు పంపించారు. అయితే అధికారంలో వైసీపీ ఉన్నపుడు ఆయన రాజకీయంగా ప్రత్యర్థుల మీద ఘాటు విమర్శలు చేశారు. దాని మీద కేసులు అయితే ఇపుడు వచ్చి పడుతున్నాయి. లేటెస్ట్ గా చూస్తే పవన్ మీద ఆయన హాట్ కామెంట్స్ చేశారు.దాంతో ఆయన మీద మళ్ళీ కేసులు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన అరెస్టుని జనసేన నేతలు కోరుకుంటున్నారు. మరో వైపు చూస్తే దువ్వాడ ఈ కేసులు పడిన తరువాత కొంత తగ్గినట్లుగా కనిపించారు. ఆయన ఎక్కడా మీడియా ముందుకు వచ్చి వైసీపీ తరఫున తన వాయిస్ అయితే వినిపించడం లేదు. మరో వైపు చూస్తే ఆయన తన భాగస్వామి మాధురితో కలసి వాకులా సిల్క్స్ అనే షోరూం ని హైదరాబాద్ లో ప్రారంభించారు.

పది కోట్ల రూపాయలతో ఈ షో రూం ప్రారంభం అయింది. ఈ షోరూం ని హరిహర వీరమల్లు హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రారంభించారు. దీని మీద పవన్ ఫ్యాన్స్ అయితే గుర్రుగా ఉన్నారు. తమ నాయకుడి మీద విమర్శలు చేసిన వారి షో రూం ప్రారంభానికి ఎలా వెళ్తారు అని వారు గరం గరం అవుతున్నారు.ఈ నేపథ్యం ఇలా ఉంటే దువ్వాడ మాధురి కలసి మరిన్ని షో రూములను తెలుగు రాష్ట్రాలలో ప్రారంభించాలని చూస్తున్నారని అంటున్నారు. ఆ విధంగా వస్త్ర వ్యాపర రంగంలోకి దువ్వాడ సీరియస్ గానే అడుగుపెడుతున్నారని అంటున్నారు. ఆయన అంతకు ముందు కాంట్రాక్టులు చేసేవారు అని చెబుతారు. ఇక ఆయనకు వేరే ఏ బిజినెస్ లు ఉన్నాయో ఏమో తెలియదు కానీ ఇపుడు మాత్రం ఆయన వస్త్ర వ్యాపార రంగంలోకి పెద్ద ఎత్తున దిగబోతున్నారు.



రానున్న రోజులలో ఈ రంగంలోనే తన జీవితాన్ని కొనసాగించాలని చూస్తున్నారని అంటున్నారు. రాజకీయాలకు ఆయన పూర్తిగా విరామం ఇస్తారని అంటున్నారు. మరో రెండేళ్లలో ఆయన ఎమ్మెల్సీ పదవీకాలం ముగుస్తుంది అని అంటున్నారు. దాంతో పొలిటికల్ ఫీల్డ్ కి ఆ ఫీల్డింగ్ కి ఆ ఫీలింగ్స్ కి కూడా గుడ్ బై చెప్పేసి ఇక బిజినెస్ ఫీల్డ్ నే ఎంచుకోవాలని కొత్త జీవితాన్ని ఆ విధంగా మొదలెట్టాలని చూస్తున్నారు అని అంటున్నారు. ఇది ఎంతవరకూ నిజమో తెలియదు కానీ ఆయన అయితే ఎక్కువ సమయం బిజినెస్ వ్యవహారాల్లోనే గడుపుతున్నారని అంటున్నారు. ఆయన కనుక తప్పుకుంటే వైసీపీకి ఈ జిల్లాలో మరో కీలక నేత దూరం అయినట్లే అని అంటున్నారు.

# ఢిల్లీ క్యాపిటల్స్ ఈసారైనా కప్పుకొడుతుందా..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్‌లో ఒక్కసారి కూడా ట్రోఫీ నెగ్గని జట్లలో ఢిల్లీ క్యాపిటల్స్ ఒకటి. వీరేందర్ సెహ్వాగ్ మొదలు రిషబ్ పంత్ వరకు ఇండియా మేటి ఆటగాళ్లు, జయవర్దనే, కెవిన్ పీటర్సన్ వంటి ఫారిన్ స్టార్లు ఎంత ప్రయత్నించినా జట్టుకు టైటిల్ అందించలేకపోయారు. 2020లో ఫైనల్ వరకూ వచ్చినా గమ్యాన్ని ముద్దాడలేకపోయింది. గత రెండు సీజన్లలో 9, 6వ స్థానాలతో తీవ్రంగా నిరాశపరిచింది. ఇక లాభం లేదని 18వ సీజన్‌లో డీసీ ఫ్రాంచైజీ తమ జట్టును పూర్తిగా మార్చేసింది. కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, ట్రిస్టన్ స్టబ్స్, అభిషేక్ పోరెల్‌ను మాత్రమే రిటైన్ చేసి వేలంలో కొత్తగా 19 మంది ఆటగాళ్లను తీసుకుంది.

రిషబ్ పంత్‌ను వదులుకున్న డీసీ ఫ్రాంచైజీ కేకేఆర్‌కు ట్రోఫీ అందించిన తమ మాజీ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కోసం ప్రయత్నించి విఫలమైంది. లక్నో, ఆర్సీబీ మాజీ కెప్టెన్లు కేఎల్ రాహుల్, డుప్లెసిస్, మిచెల్ స్టార్క్, నటరాజన్ తదితర టాప్ ప్లేయర్లను తీసుకొని జట్టును బలోపేతం చేసుకుంది. రాహుల్, డుప్లెసిస్ ఇద్దరికీ కెప్టెన్సీలో చాలా అనుభవం ఉన్నా.. తమ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌కు పగ్గాలు అప్పగించింది. అంతకుముందే తమ కోచింగ్ స్టాఫ్‌ను కూడా మార్చేసింది. మరి, పూర్తిగా కొత్త రూపంతో బరిలోకి దిగుతున్న డీసీ ఈసారైనా కప్పు కొడుతుందేమో చూడాలి.

**పవర్ ఫుల్ బౌలింగ్**

ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఈసారి అత్యంత శక్తివంతమైన బౌలింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసుకుంది. మిచెల్ స్టార్క్, నటరాజన్, దుష్మంత చమీరా, మోహిత్ శర్మ, ముకేష్ కుమార్ వంటి బౌలర్లు ఉండటం జట్టుకు గొప్ప బలం. స్టార్క్ గత సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ కు టైటిల్ అందించడంలో కీలకపాత్ర పోషించాడు. టీమిండియా సీనియర్ స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ మిడిల్ ఓవర్లలో ప్రత్యర్థులను కట్టడి చేయగలరు. డుప్లెసిస్, ఫ్రేజర్-మెక్‌గర్క్, కేఎల్ రాహుల్, అభిషేక్ పోరెల్ రూపంలో టాపార్డర్‌లో నాణ్యమైన బ్యాటర్లు అందుబాటులో ఉన్నారు. ఫ్రేజర్- గత సీజన్‌లో 234 స్ట్రైక్ రేట్‌తో చెలరేగగా, డుప్లెసిస్ కూడా 161 స్ట్రైక్ రేట్‌తో రాణించాడు. ఈ మధ్య టీమిండియా తరఫున హిట్ కొట్టిన కేఎల్ రాహుల్ టాపార్డర్‌తో పాటు మిడిలార్డర్‌లోనూ ఆడగలడు. మిడిలార్డర్ బాధ్యతలు చేపట్టేందుకు స్టబ్స్, కరుణ్ నాయర్ కూడా అందుబాటులో ఉండటం ప్లస్ పాయింట్. అక్షర్ పటేల్ స్పిన్నర్‌గానే కాకుండా ఫినిషర్‌గానూ తన మార్కు చూపెట్టగలడు. టీమిండియాలోనూ కీలక ఆటగాడిగా ఎదిగిన అక్షర్‌కు ఐపీఎల్ కెప్టెన్సీ కొత్తే అయినా.. డొమెస్టిక్ క్రికెట్‌లో గుజరాత్ జట్టును నడిపించిన అనుభవం అతనికి ఉంది. గతంలో లక్నో కెప్టెన్‌గా వ్యవహరించిన కేఎల్ రాహుల్ అతనికి అవసరమైన సపోర్ట్ అందించనున్నాడు.

**ఎంతదూరం**

ఢిల్లీ క్యాపిటల్స్ సమతూకమైన జట్టును రూపొందించుకుందని స్పష్టంగా కనిపిస్తోంది. పేస్ బౌలింగ్ అత్యంత శక్తివంతంగా మారింది. ఇది ప్రత్యర్థి జట్లకు ప్రధాన సవాల్ కానుంది. అలాగే, టాపార్డర్ కూడా బలంగా ఉండటం మరో అద్భుతమైన అవకాశం. కొత్త కెప్టెన్ అక్షర్ పటేల్ గ్రౌండ్‌లో ఎంత చురుకైన నిర్ణయాలు తీసుకుంటాడు? ఆటగాళ్లను ఏ విధంగా నడిపిస్తాడనేది డీసీ విజయావకాశాలను నిర్ణయిస్తుంది. స్టార్క్, కేఎల్ రాహుల్, డుప్లెసిస్ అనుభవం జట్టుకు అదనపు ప్రయోజనం కానుంది. దాంతో తొలి ఐపీఎల్ ట్రోఫీ అక్షర్ సేనను ఊరిస్తోంది.

**ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు**

**బ్యాటర్లు:** డుప్లెసిస్, ఫ్రేజర్ -మెక్‌గర్క్, కేఎల్ రాహుల్, కరుణ్ నాయర్, సమీర్ రిజ్వి, అశుతోష్ శర్మబీ కీపర్లు: అభిషేక్ పోరెల్, ట్రిస్టన్ స్టబ్స్, డొనోవన్ ఫెరైరాబీ ఆల్‌రౌండర్లు: అక్షర్ పటేల్ (కెప్టెన్), అజయ్ మండల్, త్రిపురాన విజయ్, మాధవ్ తివారి, మన్వంత్ కుమార్‌బీ స్పిన్నర్లు: కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, విప్రజ్ నిగమ్‌బీ ఫాస్ట్ బౌలర్లు: మిచెల్ స్టార్క్, టి. నటరాజన్, దుష్మంత చమీరా, మోహిత్ శర్మ, ముకేష్ కుమార్, దర్శన్ నల్కండే.

# కుల్‌దీప్ వరల్డ్ నంబర్ వన్ స్పిన్నర్.. నా రీ-ఎంట్రీ గురించి ఆలోచించట్లేదు





**హైదరాబాద్ పెన్ పవర్:** కుల్‌దీప్ యాదవ్ భారత జట్టు తరఫున రాణిస్తుండుకు సంతోషంగా ఉన్నానని టీమ్‌ఇండియా మణికట్టు మాంత్రికుడు యుజ్వేంద్ర చాహల్ అన్నాడు. ప్రస్తుతానికి భారత జట్టులోకి పునరాగమనం చేయడం తన చేతుల్లో లేదని.. కాబట్టి దాని గురించి ఆలోచించడం లేదని చెప్పాడు. టీమ్‌ఇండియాలో ఒకప్పుడు 'కుల్చా' జోడీ హవా కొనసాగింది. ఈ మణికట్టు మాంత్రికులు తమ స్పిన్ మయాజాలంతో ప్రత్యర్థి జట్ల ఆటగాళ్లను ముప్పుతిప్పలు పెట్టి మ్యాచ్ విన్నర్లుగా నిలిచారు. కానీ, కొన్ని నెలల క్రితం నుంచి చాహల్ భారత వన్డే జట్టుకు దూరమయ్యాడు. అతను చివరి వన్డే ఆగస్టు, 2023లో ఆడాడు. మరోవైపు, కుల్‌దీప్ యాదవ్ టెస్టులు, వన్డేల్లో అదరగొడుతున్నాడు. ఇటీవల భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడంలోనూ కీలక పాత్ర పోషించాడు. 'భారత జట్టులోకి పునరాగమనం చేయడం అనేది నా చేతుల్లో లేదు. కాబట్టి దాని గురించి ఆలోచించను. ప్రస్తుతం కుల్‌దీప్ యాదవ్ ప్రపంచంలోనే నంబర్ వన్ మణికట్టు స్పిన్నర్. ఐపీఎల్‌లో, అంతర్జాతీయ క్రికెట్‌లో అతడు బౌలింగ్ చేస్తున్న తీరే ఇందుకు నిదర్శనం. కుల్‌దీప్‌తో కలిసి బౌలింగ్ చేయడం నాకు ఇష్టం. మా ఇద్దరి మధ్య మైదానంలో, వెలుపల మంచి అనుబంధం ఉంది. అతనితో బౌలింగ్ చేయడం సరదాగా ఉంటుంది. ఎందుకంటే మా బౌలింగ్ ఒకే రకంగా ఉంటుంది. ఇద్దరికీ అటాకింగ్ బౌలింగ్ చేయడం చాలా ఇష్టం. పరస్పరం సమన్వయం చేసుకునేవాళ్లం. మేము ఎల్లప్పుడూ ఒకరిపై ఒకరం విశ్వాసం ఉంచాం' అని చాహల్ పేర్కొన్నాడు.ప్రస్తుతం కుల్చా ద్వయం ఐపీఎల్ 2025 సీజన్ కోసం సిద్ధమవుతోంది. కుల్‌దీప్ దిల్లీ క్యాపిటల్స్‌కు ఆడుతున్నాడు. చాహల్ గత సీజన్ వరకు రాజస్థాన్ తరఫున ఆడి.. ఈ సీజన్ నుంచి పంజాబ్ కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మెగా వేలంలో రూ.18 కోట్లు వెచ్చించి మరీ పంజాబ్ చాహల్‌ని దక్కించుకున్న విషయం తెలిసిందే.

# మరికొన్ని రోజుల్లో ఐపీఎల్.. భారీ రికార్డుకు ఒక్క సెంచరీ దూరంలో కోహ్లీ



**హైదరాబాద్ పెన్ పవర్:** అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఐపీఎల్-2025 సీజన్ మరో 6 రోజుల్లో ప్రారంభంకానుంది. ఇప్పటికే ఆటగాళ్లంతా ప్రాక్టీస్‌లో నిమగ్నమయ్యారు. స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ ) కూడా ఆర్సీబీ క్యాంప్‌లో చేరాడు. ఈ సీజన్‌లో కోహ్లీ ఓ భారీ రికార్డును అందుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. అతను ఈ ఐపీఎల్ సీజన్‌లో ఒక్క సెంచరీ చేస్తే టీ20 క్రికెట్‌లో 10 శతకాలు పూర్తి చేసుకుంటాడు. ఈ క్రమంలోనే పొట్టి ఫార్మాట్‌లో ఇన్ని సెంచరీలు చేసిన తొలి భారత బ్యాటర్‌గా చరిత్ర సృష్టిస్తాడు. ఈ జాబితాలో కోహ్లీ అగ్రస్థానంలో ఉండగా.. రోహిత్ శర్మ (8) రెండో స్థానంలో ఉన్నాడు. కోహ్లీ ఇప్పటి వరకు 399 మ్యాచ్‌లు ఆడి 9 సెంచరీలు బాదాడు. ఇందులో ఎనిమిది ఐపీఎల్‌లో కాగా.. ఒకటి అంతర్జాతీయ క్రికెట్‌లో. ఐపీఎల్‌లో అధిక శతకాలు చేసింది కోహ్లీనే. 2016 ఐపీఎల్‌లో విరాట్ ఏకంగా నాలుగు సెంచరీలు బాదేశాడు.

**టీ20ల్లో ఎక్కువ సెంచరీలు చేసిన ఆటగాళ్లు**

క్రిస్ గేల్ (వెస్టిండీస్, 463 మ్యాచ్‌లు)-22
బాబర్ అజామ్ (పాకిస్థాన్, 309 మ్యాచ్‌లు)-11
విరాట్ కోహ్లీ (భారత్, 399 మ్యాచ్‌లు)-9
మైకేల్ క్లింగర్ (ఆస్ట్రేలియా, 206 మ్యాచ్‌లు )-9
రిలీ రోసోవ్ (సౌతాఫ్రికా, 367 మ్యాచ్‌లు)-8
ఆరోన్ ఫించ్ (ఆస్ట్రేలియా, 387 మ్యాచ్‌లు )-8
డేవిడ్ వార్నర్ (ఆస్ట్రేలియా, 399 మ్యాచ్‌లు)-8
జోస్ బట్లర్ (ఇంగ్లాండ్, 434 మ్యాచ్‌లు)-8
రోహిత్ శర్మ (భారత్, 448 మ్యాచ్‌లు)-8

# బేబమ్మపై బుచ్చిబాబు ప్రేమ చూపిస్తాడా..?



ప్రగ్యా జైస్వాల్ డ్రెస్ మీరు ఆమె శైలిని దొంగిలించాలని కోరుకునేలా చేస్తుంది





ఉప్పెన సినిమాతో ఒకేసారి దర్శకుడు, హీరో, హీరోయిన్ ముగ్గురు కొత్త వాళ్లు పరిశ్రమకు పరిచయమయ్యారు. తొలి సినిమాతోనే 100 కోట్లు కొట్టిన డైరెక్టర్ గా బుచ్చి బాబు సెన్సేషనల్ రికార్డ్ అందుకోగా మెగా మేనల్లుడిగా వైష్ణవ్ తేజ్ తొలి సినిమాతోనే సూపర్ హిట్ అందుకుని క్రేజ్ తెచ్చుకున్నాడు. ఇక అదే సినిమాతో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన కృతి శెట్టి కూడా అదరగొట్టేసింది. ఐతే ఉప్పెన తర్వాత హీరో, హీరోయిన్ వరుస సినిమాలు చేసి ఫెయిల్యూస్ చవిచూశారు.ఉప్పెన తర్వాత బుచ్చి బాబు మాత్రం తన రెండో సినిమా ఈమధ్యనే సెట్స్ మీదకు తీసుకెళ్లాడు. బుచ్చి బాబు డైరెక్షన్ లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ఒక సినిమా వస్తుంది. ఆ సినిమా షూటింగ్ నుంచి వస్తున్న అప్డేట్స్ తోనే మూవీపై అంచనాలు పెరుగుతున్నాయి. ఐతే ఈ సినిమాలో ఆల్రెడీ హీరోయిన్ గా జాన్వి కపూర్ లాక్ అయ్యింది. బుచ్చి బాబు సినిమాలో సెకండ్ హీరోయిన్ కూడా రాసుకున్నాడని టాక్.ఆ ఛాన్స్ కోసం చాలామంది హీరోయిన్స్ క్యూలో ఉన్నారు. ఐతే ఉప్పెనతో తనకు తొలి హిట్ ఇచ్చిన కృతి శెట్టినే ఆ అవకాశాన్ని వాడుకోవాలని చూస్తుంది. ఉప్పెన తర్వాత కృతి శెట్టి అరడజను పైగా సినిమాలు చేసింది. వాటిలో ఏ ఒక్కటి అమ్మడికి క్రేజ్ తీసుకు రాలేదు. ఐతే మళ్లీ బుచ్చి బాబు ద్వారానే అమ్మడు బ్యాక్ టు ఫాం అవ్వాలని చూస్తుంది. ఐతే ఉప్పెన బేబమ్మ మీద బుచ్చి బాబు ప్రేమ చూపిస్తాడా లేదా అన్నది డౌట్ గా ఉంది.బుచ్చి బాబు మాత్రం తను రాసుకున్న పాత్రకు ఎవరు బెస్ట్ అనిపిస్తారో వాళ్లనే తీసుకోవాలని చూస్తున్నాడు. %=జ% 16 సినిమా విషయంలో డైరెక్టర్ అసలు ఏమాత్రం కాంప్రమైజ్ అవ్వట్లేదని తెలుస్తుంది. మరి ఉప్పెన హీరోయిన్ కూడా బుచ్చి బాబు సెకండ్ సినిమాలో రిపీట్ అవుతుందా లేదా అన్నది మరికొద్దిరోజుల్లో తెలుస్తుంది. ఈ సినిమాపై మెగా ఫ్యాన్స్ అంచనాలు మాత్రం తారాస్థాయిలో ఉన్నాయి. ఐతే కెరీర్ అటు ఇటుగా ఉన్న ఈ టైం లో చరణ్ సినిమా ఛాన్స్ వస్తే మాత్రం కృతి శెట్టి ఫేట్ మారినట్టే లెక్క. ముఖ్యంగా అమ్మడికి ఈ ఛాన్స్ కచ్చితంగా తనని తాను ప్రూవ్ చేసుకునేలా చేస్తుందని చెప్పొచ్చు. ఎలాగు ఉప్పెన సెంటిమెంట్ కూడా ఉంది కాబట్టి %=జ% 16లో కృతి ఉన్నా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదని చెప్పొచ్చు.



తాజా స్నాప్‌లలో వాణి కపూర్ సొగసైన గ్రేస్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com